GOLKONDA PATRIKA
Hyderabad . Dn.

సంపుట 9 ... సంచిక 230
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... మంగళవారం
18—9—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 RegH45

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

100298

ముఖ్యమం[illegible]
హైద్రాబాద్, సెప్టెం[illegible] రావుగారు ఆరు పాట్లు తుపాకీ [illegible] కాల్పులు జరుపడం అహింసాప్రతిజ్ఞ [illegible] సాత్వికులు విఫలిస్తే ప్రతివారికీ హింసా [illegible] దనీ తెలుపుతూ ఆయన గౌరవమర్యాదలు [illegible] స్త్రీపురుషులకు తుపాకీ చేతపట్టడం నేర్పుట [illegible] చేగంపేట పోలీస్ లైన్లవద్ద నేడాయన తుపాకీ కాల్పు [illegible] రైఫిల్ క్లబ్‌కు శ్రీకారంతోత్సవం జరిపారు.

నాసిర్‌తో చర్చలతర్వాత కృష్ణమీనన్ లండన్ ప్రయాణం

సంస్కృతభాషకు దాని పూర్వస్థాయి చేకూర్చాలి

మున్నాలాల్ సంస్కృత కళాశాలలో రెవెన్యూ మంత్రి రంగారెడ్డిగారి ఉద్ఘాటన

సికింద్రాబాదు, సెప్టెం 17

"సంస్కృత భాష సమగ్రమైన భాష. మున్ను దానికిగల సముచిత స్థానాన్ని తిరిగి మనం సాధించాల్సిన అవసరం ఉంది. మిగిలిన భారతీయ భాషలన్నీ సంస్కృతంమీద ఆధారపడినవే కనుక సంస్కృత భాషను యీనాడు కూడా సముద్ధరించాల్సినదే" అని రెవెన్యూమంత్రి శ్రీ కొంగా వెంకటరంగారెడ్డిగారు నేడు ఉద్ఘాటించారు.

ఈరోజ సికింద్రాబాద్ లాలాగూడెలో మున్నాలాల్ సంస్కృత కళాశాలా, సంస్కృతి విద్యాకేంద్రాలు లీనీకరణ ప్రారంభోత్సవానికి శ్రీరంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి రామకృష్ణ రావుగారు హాజరుకానందున దివాన్ బహద్దర్ శ్రీ అరావముదు అయ్యంగార్ లీనీకరణ ప్రారంభోత్సవం జరిపారు. ఆయనకూడా మనదేశంలోని అన్ని భాషలకూ ఏదోరీతిగా సంస్కృతమే మాతృక కావున దాన్ని ప్రఖ్యాతికి తేవలసిన అవశ్యకత ఉన్నదని తెలిపారు.

మంత్రి రంగారెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రజలు సంస్కృతాన్ని ఎక్కువగా అభ్యసించక పోవడానికి కారణం ఆ భాషా భ్యాసంద్వారా దైనందిన లోకయాత్రలో లాభం గోచరించకపోతుండడమేనంటూ యీసమస్యను పరిష్కరించాలన్నారు. స్వతంత్ర భారతంలో సంస్కృతభాష తన పూర్వస్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు.

సంస్కృత విద్యా సమితి అధ్యక్షుడు సికింద్రాబాద్ మేయర్ శ్రీ ముకుందదాస్ మాలాని రాష్ట్రంలో సంస్కృత భాషా ప్రగతిని సమీక్షిస్తూ తాము చేతనైనంతకృషి చేస్తున్నప్పటికీ ఇంకా జరుగవలసినదెంతో ఉందన్నారు.

సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారు కూడా సంస్కృత భాషా ప్రాముఖ్యాన్ని విపుల పరిచారు. మున్నాలాల్ ధర్మకర్తృత్వ నిధి రాష్ట్రంలో సంస్కృత భాషా వ్యాప్తి నిమిత్తం 1935లో ఏర్పాటయింది.



నగరంలో శనివారంనాటి సాయంత్రం తెలంగాణ రచయితలసంఘం ద్వితీయవార్షికోత్సవాలను ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ప్రారంభించారు. హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణరావుగారు ప్రసంగిస్తున్నప్పుడు తీసిన యీ చిత్రంలో వేదికపై నున్నవారు (ఎడమనుండి కుడికి) శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, ఆహ్వానసంఘ కార్యదర్శి, బి. ఆర్. శాస్త్రి, రచయితల సంఘం కార్యదర్శి సి. నారాయణరెడ్డి, బి. రామకృష్ణరావు, అధ్యక్షుడు కాళోజీనారాయణరావు, విశ్వనాథసత్యనారాయణ, ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఎన్. సి. ఎస్ వేంకటాచార్యులు, బి. రామరాజుగార్లు.

అఖిల భారత గ్రంథ ప్రదర్శనం

ప్రచురణ కర్తలకు, గ్రంథకర్తలకు విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెం 17

అఖిలభారత గ్రంథ ప్రదర్శనానికి, తెలుగుగ్రంథాలను ఎంచి, సేకరించడానికి సాహిత్య అకాడమీ నియమించిన డా॥ బి. వి. నీలాపతి, శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగార్లు ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు:

వచ్చే నవంబరునెల పూర్వార్థంలో ఢిల్లీలో సాహిత్య అకాడమీ వారు అఖిల భారత గ్రంథ ప్రదర్శనము నొకదానిని ఏర్పాటు చేస్తున్నారు. దానిలోని తెలుగు విభాగంలో ప్రదర్శించేనిమిత్తం సుమారు వెయ్యి ఉత్తమ ఆంధ్రగ్రంథాలను సేకరించవలసి ఉన్నది. ఈ కృషిలో ఆంధ్ర ప్రచురణ కర్తలు, గ్రంథ కర్తలు మాతో సహకరించి అత్యుత్తమములైన సర్వాంధ్ర గ్రంథములూ ప్రదర్శించబడు అవకాశము కలిగించగలందులకు ప్రార్థిస్తున్నాము. శ్యాటలాగులను పంపినచో, మాకు ప్రదర్శనయోగ్యములని తోచిన గ్రంథములను ఎంచుకొని, వాటిని ప్రదర్శనార్థము సాహిత్య అకాడమీకి ఎరవుగా ఇప్పించవలసినదని ప్రార్థించదగలము ప్రదర్శనానంతరము భద్రముగా గ్రంథములన్నీ ఆయా ప్రచురణకర్తలకు తిరిగి పంపివేయబడును.

శ్యాటలాగులను ఈ దిగువ చిరునామాకు పంప ప్రార్థితులు:

బి. వి. శ్రీనివాసాచార్యులు తెలుగు భాషా సమితి, 27. విశ్వ విద్యాలయ భవనములు, మద్రాసు-5.

కొత్తరకం అణుబాంబు

రష్యా ప్రయోగించిందని జపాన్ శాస్త్రజ్ఞుల వెల్లడి

టోకియో, సెప్టెం 17

గతయేడాది, ఈ యేడాదిలో ఇంతకుముందు ప్రేల్చిన అణుబాంబులకన్నా విభిన్నమైన కొత్తరకం అణుబాంబును రష్యా యిటీవల ప్రయోగించినట్లు జపాన్ శాస్త్రజ్ఞులు నేడు వెల్లడించారు- ఈ అణ్వస్త్ర ప్రయోగం జపాన్‌కు చాలాదూరంగానే జరిగినప్పటికి హెక్కైడోయేదీవినుండి తూర్పు జపాన్ అంతటా 12 వేలనుండి 18 వేల గీగర్ కౌంట్ల రేడియో ధార్మికవర్షం కురిసినట్లు వారంటున్నారు.

స్వీడన్‌లో ఎన్నికలు

సోషల్ డెమాక్రటిక్ పార్టీకి 108 స్థానాలు

స్టాక్‌హోం, సెప్టెం 17

గత శుక్రవారం జరిగిన స్వీడిష్ శాసనసభ ఎన్నికలలో సోషల్ డెమాక్రట్ పార్టీకి 108 స్థానాలు, లిబరల్స్‌కు 58, కన్సర్వేటివ్‌లకు 39, అగ్రేరియన్‌లకు 20, కమ్యూనిస్టులకు 6 స్థానాలు వచ్చినవి.

1952లో జరిగిన గత ఎన్నికలలో పోల్చితే కన్సర్వేటివ్‌లు మరో 8 స్థానాల్ని తూంకోల్పోయారు- అగ్రేరియన్లు, సోషల్ డెమాక్రట్స్ కొద్ది స్థానాల్ని కోల్పోయారు, లిబరల్స్ యథాస్థితిలో ఉన్నారు.

సోషల్ డెమాక్రట్స్ మొత్తం ఓట్లలో 41.1 శాతి అనగా 1,697,746 ఓట్లను పొందారు- 1952లో వారికి 46.1 శాతి ఓట్లు వచ్చినవి.

పండిత సన్మానం

రచయితల సంఘం వార్షికోత్సవ సమాప్తి

హైద్రాబాద్, సెపెం 17

భేరీ భాంకృతి సన్నిభంగాలభించిన సన్నిహితకవులధర గర్జల్లుమధ్యతుసాయంత్రం తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యాన తెలంగాణంలోని ఏడుగురు ఉద్దండపండితులకు సన్మానం జరిగింది-

సభకు డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షత వహించారు- శ్రీ బి- రామరాజుగారు పండితులను పరిచయంచేశారు- శ్రీ కపిల కాశీపతిగారు ప్రారంభోపన్యాసమిస్తూ మనసుమధ్యనున్న పండిత ప్రకాండులందరి జీవితసంగ్రహాలను అక్షరాభాగ్రంచేస్తే సాహిత్యాధ్యయనంచేసేవారికి అనంతస్ఫూర్తిలభించగలదని సూచించారు.

పూర్వోత్తరమీమాంసా శాస్త్రాలలో అఖండప్రజ్ఞానిధియైన గుండే రామశాస్త్రులు, వ్యాకరణంలో సన్నిధియైన ఖండవల్లి నరసింహశాస్త్రి, అలంకారశాస్త్రంలో ప్రతిభగన్న సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి, తెలంగాణంనుండి వెలువడిన ఆంధ్ర చారిత్రక పరిశోధకులు ఆదిరాజు వీరభద్రరావు, దూపాటి రమణాచార్యులు, ఆరు భాషలలో అనర్గళకవితనువ్రాసి మెప్పించగల ఉదయరాజు శేషగిరి రావుగార్లు సన్మానింపబడి యథోచితంగా కృతజ్ఞతలు తెలిపారు.

రాత్రి కవిసమ్మేళనంతో తెలంగాణ రచయితలసంఘం ద్వితీయ వార్షికోత్సవాలు ముగిశాయి.

సర్వసభ్య సమావేశం

ఈఉదయం జరిగిన తెలంగాణ రచయితల సర్వసభ్యసమావేశంలో అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు స్థానసభకై సర్వప్రయత్నాలూ కావించేందుకు సంఘం అధ్యక్షునికి అధికారాలు ఇస్తూ తీర్మానింపబడింది. పరిషత్తు అధికారవ్యవస్థగా ఉండాలా అనధికారవ్యవస్థగా పనిచేయాలా, ఎటువంటి ప్రాతినిధ్యం ఉండాలి లక్ష్యాలు, ఆదర్శాలు ఏమి టి అను అనేకఅంశాలపై దాదాపు రెండుగంటలు చర్చ జరిగింది. పదిహేనుమంది వక్తలు చర్చలలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దృష్ట్యా రచయితలసంఘ కార్యక్షేత్ర విస్తరణకోసం సంఘనియమావళిలో మార్పులు నూచించేందుకు కార్యవర్గానికి అధికారమివ్వబడింది- మరో గౌరవ కార్యదర్శి శ్రీ కె.ఎస్.నారాయణ నివేదిక సమర్పించారు. సంస్కృత విద్యాసమితి కార్యదర్శి శ్రీ అనుముల రాఘవకర్ణ గారు సమితి నివేదిక అందజేశారు. సేఠ్ మున్నాలాల్ ధర్మకర్తృత్వ నిధి రాష్ట్రంలో సంస్కృత భాషా వ్యాప్తి నిమిత్తం 1935లో ఏర్పాటయింది.

తూర్పుపాకిస్తాన్ మంత్రివర్గంలో ముగ్గురు హిందువులకుస్థానం

మరి ముగ్గురు అవామీలీగ్ సభ్యులతో బాటు నేడే ప్రమాణ స్వీకారం

ఢాకా, సెప్టెంబర్ 17

తూర్పుపాకిస్తాన్‌లో శ్రీ అతహర్ రహమాన్‌ఖాన్ నాయకత్వంలో విస్తృతపరచబడనున్న ఐదు పార్టీల మిశ్రమ మంత్రివర్గంలో ముగ్గురు హిందువులు చేర్చుకోబడుతారు. వారు: ధీరేంద్రనాథదత్ [యు-పి-పి-], మనోరంజన్ ధార్ [కాం], శరత్‌చంద్ర మూర్మాంధార్ [షెడ్యూల్డుతరగతి] మరిముగ్గురు అవామీలీగ్ సభ్యులతోబాటు వారు రేపు ప్రమాణస్వీకారం చేస్తారు- నేటి ఉదయం పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్దీ కరాచీకి బయలుదేరి వెళ్ళేముందు ఆ పేర్లు నిర్ణయింపబడినవి.

యునైటెడ్ ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా మాజీ ముఖ్యమంత్రి అబూహుసేన్ సర్కార్ ఎన్నుకోబడినారు- ఆయన నేటి నుండి బడ్జెటు సమావేశాన్ని ప్రారంభించిన తూర్పుపాకిస్తాన్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరిస్తారు- శ్రీ ఫజ్లల్‌హక్ గత మార్చి 9వ తేదీన తూర్పుపాకిస్తాన్ గవర్నరుగా నియమించబడిన నాటి నుండి శాశ్వాలిక నాయకుడుగా పనిచేస్తున్నారు.

అవామీలీగ్‌కు చెందిన జాతీయ శాసనసభా సభ్యుడు శ్రీ అబూహుసేన్ కేంద్రమంత్రివర్గంలో చేర్చుకోబడినారు.

3 మాసాల సెలవు 2 మాసాల వేతనం

నవంబర్ 1కి ముందే ఉద్యోగులకు లభించేవైనం

హైద్రాబాద్, సెప్టెం 17

బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు కేటాయించబడిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నవంబర్ 1కు ముందు 3 వారాల సెలవును, అడ్వాన్సుగా రెండు మాసాల వేతనాన్ని పొందుతారని తెలుస్తున్నది. నవంబర్ 1 నుండి నూతన రాష్ట్రాలలో వారు తమ ఉద్యోగాలలో ప్రవేశిస్తారు.

ఆ. ప్ర. ప్రదేశ్‌లో శాఖాధిపతులుగా నియమించబడిన వారందరికీ ఈ విషయంలో అధికార ఉత్తర్వులు వచ్చినట్లు తెలుస్తున్నది.

కథానికలపోటీ

హైద్రాబాద్, సెప్టెం 17

ఉస్మానియా విశ్వవిద్యాలయ (ఆర్టు అండ్ కామర్స్ కళాశాల) తెలుగు సారస్వతసమితి ఆధ్వర్యమున కథానికలపోటీ జరుప నిశ్చయింపబడినది.

ప్రస్తుతము కళాశాలలలో చదువుచున్న విద్యార్థులు మాత్రము (ప్రస్తుతముబారైనను) ఈపోటీలో పాల్గొనుటకు అర్హులు.

రచయిత ఒకటికన్న ఎక్కువ కథానికలనుగూడ పంప వచ్చును. కథకొక్కింటికి ప్రవేశరుసుము ఒక రూపాయి (రుసుము పోస్టల్ ఆర్డరు ద్వారా మాత్రమే స్వీకరించబడును).

ప్రథమబహుమతి రు. 50 ద్వితీయబహుమతి రు- 30 తృతీయబహుమతి రు. 20 పోటీఫలితములు డిశంబరు 2వ వారములోగా పత్రికల్లో ప్రకటింపబడును. ప్రతివిద్యార్థి తరగతి పరుననుసంఖ్య, విభాగము, కళాశాల పేర్లనుకూడ పేర్కొనవలెను. పోస్టల్ ఆర్డర్లు కథానికలతోపుగడుపు అక్టోబరు 31. చిరునామాకు వి-సుబ్రహ్మణ్యంయూనివర్సిటీహాస్టలు వి. రూమ్ నంబరు 21 జామై ఉస్మానియా (పి. ఓ) హైద్రాబాదు-7.

తీర్మానంలో అడ్డేర్ల రైలుప్రమాదంలో నష్టపడినవారి కుటుంబాలకు సంతాపం తెలుపబడింది. ఆంధ్రప్రదేశ్ అవతరణకు హర్షం తెలుపుతూ అందుకుతోడ్పడిన రచయితలు, కవులు, ఆంధ్రప్రజలకుధన్యవాదాలర్పిస్తూకూడా తీర్మానించబడింది-

అధ్యక్షునికోరికపై సమావేశంలో శ్రీయుతులు కపిల కాశీపతి, యండమూరి సత్యనారాయణ, తుమ్మల వెంకట్రామయ్యగార్లుకూడా ప్రసంగించారు. [మా-వి]

సూయజ్ కాలువను బాయ్‌కాట్‌చేసే ఆలోచనలేదని డల్లెస్ ప్రకటన

డాక్టర భార్యల అవస్థలు

బొంబాయిలోగోష్ఠి

బొంబాయి, సెప్టెంబర్ 17

"డాక్టర్ భార్య లేక భర్త" అనే అంశంపై భారత వైద్య సంఘంవారే ర్పాటు చేసిన గోష్ఠిలో పలువురు ప్రసంగిస్తూ డాక్టర్ల భార్యల అవస్థల్ని వివరించారు.

ఒక లేడీ డాక్టర్ భర్త తన అవస్థను వివరిస్తూఉండగానళలోనవ్వులు మిన్ను మిట్టినవి.

ఎప్పుడూ డాక్టరు తనరోగుల విషయమే పటించుకొంటూ భార్యతో ఎక్కువ కాలం గడపక పోవడం చాల మందికి కష్టం కల్గించినా ఒక పత్రికా రచయిత్రి మాత్రం ఆనందయంలో తాను ఎన్నో రచనల్ని చేయనికి అవకాశం లభిస్తుందని సంతృప్తి పడింది.

"ఈరోజు సాయంత్రం చాలతొందరగా యింటికివస్తానో అనిడాక్టరు అంటే రాత్రి 11 గంటలకు అతడు వస్తాడని అర్థమనీ ఒకోసారి 1 గంట మాడ అవుతుందని ఒక డాక్టరు భార్య అన్నది.

అయితే డాక్టరుభార్య కావడం వలన డబ్బుచెల్లించవలసినవారు లేకుండా చికిత్సనుపొందవచ్చునని, ఆర్థికభద్రత ఉంటుందనీ, సాంఘికసమావేశాలకు అధ్యక్షత వహించుమనిపి లుస్తారనీ ఒకామె పేర్కొన్నది.

డాక్టరు భార్య ఎన్ని యిబ్బందుల్ని ఎదుర్కోవలసి వచ్చినా తన భర్త మానవ సేవలో నిమగ్నుడైనాడనే విషయాన్ని స్మరించి తృప్తిపడాలని మరో ఆమె అన్నారు.

డా॥ సి. ఎస్. థాకర్ అధ్యక్షత వహించిన ఈ గోష్ఠిలో 12 మంది డాక్టర్ల భార్యలు పాల్గొన్నారు.

కాల్వ వినియోగదార్ల సంస్థ స్థాపనకు పూర్వరంగం తయ్యారీ

కైరో, సెప్టెం 17

భారత ప్రభుత్వ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు మధ్యాహ్నం ఈజిప్టు అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసిర్‌తో రెండుగంటల పాటు చర్చలు జరిపారు. ఈరాత్రి కూడా మళ్ళీ ఇరువురూ మంతనాలు కావించారు.

ఈఉదయమే బొంబాయి నుండి కైరోకు చేరిన శ్రీమీనన్, నాసిర్‌ను కలిసినప్పుడు భారతరాయబారి అలీయావర్ జంగ్, ఈజిప్టు విదేశాంగ మంత్రి ఫౌజీ లు కూడా హాజరయ్యారు.

మీనన్ విలేఖరులతో ప్రసంగిస్తూ తానక్కడినుండి లండన్ వెళ్ళుతానని చెప్పారు. లండన్‌లో సూయజ్ సమస్యపై బ్రిటిష్ దృక్పథాన్ని పరిశీలించేందుకు అనువుగా ఈరీతి దృక్పథాన్ని తెలుసుకోవాలనే తాను కైరోకు వచ్చానని ఆయన అన్నారు. లండన్‌నుండి వచ్చి ఆయన భారత ప్రభుత్వానికి సూయజ్ వ్యవహారంపై నివేదిక అందజేస్తారు.

18 రాజ్యాల సమావేశం

ఈలోగా బుధవారం నాడు లండనులో ప్రారంభమయ్యే 18 రాజ్యాల సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక్క స్పెయిన్ తప్ప అన్ని రాజ్యాలూ హాజరు అవుతున్నట్లు తమ అంగీకారాన్ని తెలిపాయి. స్కాండినేవియా రాజ్యాలు మూడూ సూయజ్ సమస్యను ఐక్యరాజ్య సమితికి నివేదించాలని కోరుతున్నాయి. పాకిస్తాన్, ఇరాక్‌లు విభిన్నంగానైనా బలప్రయోగాన్ని సమర్థించే తీర్మానాన్ని వ్యతిరేకిస్తాయని చెప్పాయి.

ఈసమావేశానికి హాజరైనంత మాత్రాన అరాబ్యాలు కాల్వ వినియోగదార్ల సంస్థవిషయానుకూలంగా ఉండాలని ఎక్కడా నియమం ధనలేదు. ఈలోగా కాల్వ వాడకం దార్లసంస్థ స్థాపనకు సంబంధించిన వివరాలన్నీ తయారవుతున్నాయి. రేపు లండన్‌లో అగ్రరాజ్యత్రయ విదేశాంగమంత్రులు సమావేశమైనప్పుడు నిపుణులు సంధ్యనుగురించి నివేదిక అందజేయనున్నారట.

డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్‌లో మాట్లాడుతూ అమెరికా స్టేట్ సెక్రటరీ డల్లెస్ సూయజ్ కాలువను బాయ్‌కాట్ చేసే ఉద్దేశమేమీ తలపెట్టబడలేదన్నాడు. నేడాతడు వాషింగ్టన్‌లో చర్చలు జరిపిన తదనంతరం విలేఖరులతో మాట్లాడుతూ పరిస్థితులనుబట్టి సూయజ్ కాలువ ద్వారా రవాణా వ్యవహారం అసాధ్యమయి చాలవరకు తగ్గించబడవలసి వస్తుందని అన్నాడు. వచ్చిన బిరోపాకు సూచనవల్లయి మున్నగునవి సక్రమంగా జరిగేందుకు రక్షణకై పథకాలు చేయబడ్డాయన్నాడుకూడా- కాల్వవిర్వహణలో ఈజిప్టుతో సంతృప్తికరమైన ఒడంబడికలు జరుగగలవని ఆశించారు- సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారాన్ని కాముకిస్తున్నట్లాతడు పునర్నిర్వచించాడు-

డల్లెస్ యీవేళ లండన్‌లోజరిగే 18 రాజ్యాల సమావేశానికి హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్ళారు-

పి.ఎస్.పి. ఏపార్టీతో నూ చేతులు కలుపరాదు

జాతీయ కార్యవర్గ సమావేశానికి శ్రీ జయప్రకాశ్ లేఖ

బొంబాయి, సెప్టెంబర్ 17

వచ్చే ఎన్నికలలో ప్రజాసోషలిస్టు పార్టీ ఇతర రాజకీయ పార్టీల వట్ల ఎటువంటి విధానాన్ని అవలంబించాలన్న విషయమై అనేకమంది అనేకాభిప్రాయాలు వెల్లడించినప్పటికీ ఎన్నికల కోసంగాను ఏపార్టీతోనుచేతులు కలపడం కూడదని అందరూ ఏకగ్రీవాభిప్రాయంతోనే ఉన్నారని నేడు పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేంభాసిన్ తెలిపారు.

నిన్నటినుండి పి.ఎస్.పి. జాతీయ కార్యవర్గం యిక్కడ సమావేశమౌతున్నది. ఎన్నికలవ్యవహారంపై తీవ్ర అభిప్రాయ భేదాలు సభ్యుల్లో ఏర్పడ్డాయని తెలుస్తున్నది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ కూడా యీ సమావేశానికి ఒక నివేదికా లేఖ అందజేస్తూ పి. ఎస్. పి. వచ్చే ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయవలసిందేగాని ఏ పార్టీతోనూ చేతులు కలుపరాదని అభిప్రాయం వెల్లడించారు.

వివిధ పార్టీలవట్ల పి. ఎస్. పి. దృక్పథం ఎలా ఉండాలన్న విషయమై చర్చలు రేపు కూడా సాగుతాయి.

నేడు పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం ఎన్నికలను ఎంతమాత్రం వాయిదా వేయరాదంటూ తీర్మానించింది. ఎన్నికలు వాయిదా వేయవలసి వస్తే రాజ్యాంగంలో పేర్కొన్న గడువుకన్న శాసన సభలకు ఎక్కువ వ్యవహార పరిధి కల్పించడమేనని కాగా అది రాజ్యాంగవిరుద్ధమూ ప్రజాస్వామ్య విరుద్ధమూకాగలదనీ పేర్కొనబడింది. అహ్మదాబాద్ కాల్పులపై విచారణ జరిపించాలని కోరుతూ కూడా మరో తీర్మానం చేయబడింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ తన నివేదికా లేఖలో దేశంలో ఏకపక్ష ప్రభుత్వం వల్ల ఏర్పడుతున్న ప్రమాదావస్థను చర్చించు సమర్థవంతమైన పార్లమెంటరీ ప్రతిపక్షంలేనిలోటువల్ల ప్రభుత్వమే ఆర్థిక రంగాన్ని కైవసం చేసుకుంటూ వ్యక్తిస్వాతంత్ర్యాన్ని నృష్టించగలిగి ఒకరకంగా జ్యోర్తి నీకి దారితీస్తున్నదని వివరించారు. కమ్యూనిస్టులలో ఆయన ఎన్నికల స్నేహం పెట్టుకోరాదనీ వారిశుద్ధవర్తనులుగాని వారినమ్మకద్రోహులనీ ఆనం గానిరహస్యమూనతత్వం గానిమూరాయని తనకింకా స్పష్టమైనవన్నకం లేదనీ అందువల్ల వారితో చేతులు కలపడం ప్రమాదమేనని కాబట్టి ఒక నిర్ణయానికి రావడం జరిగింది.

హట్టి కార్మికుల సమ్మె

నిన్నటినుండి ప్రారంభం

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

హట్టి బంగారు గనుల కార్మికులు 1500 మంది అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన నేటి ఉదయంనుండి నిరవధిక సమ్మె ప్రారంభించారని తెలియవచ్చింది.

ఎ. హెచ్. టి. యు. సి. అధ్యక్షుడు శుక్లం మొహియద్దీన్ ప్రకటించారు. హట్టిలోనే ఉండి సమ్మెనడిపిస్తున్నాడు.

సమ్మె వాయిదా

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

ఈనెల 19 నుండి ప్రారంభమవనున్న సమ్మెను రాష్ట్రప్రభుత్వ సంఘం వాయిదా వేసింది. కన్సిలియేషన్ విచారణలు ముగిసిన వారం రోజుల్లోపలే సమ్మె చేయనూడదని నిర్ణయం ఇంకుకు చెప్పబడింది.

కన్సిలియేషన్ విచారణ అధికారి ఫరీదుద్దీన్ నివేదిక ముగించారు.

[redacted] పై)
[redacted] చురు)
[redacted] (ర)
[redacted] బంటే
[redacted] చానని
[redacted] (బా)), సెప్టెం 17
[redacted] కు చెందిన ప్రఖ్యాత
[redacted] డా॥ ఎం. అఖన్‌సింగ్
[redacted] ముఖ్యమంత్రి శ్రీ కాకల్
[redacted] జైన్‌కు ఒక లేఖనువ్రాస్తూ ఎట్టి
న్యాయం జరగకుండా తమను
నక్రమంగా చూసే పక్షంలో తన
బట్టుతో కాటు లొంగిపోగలనని
సూచించారు.

ఇదే విధమైన సూచనను స్వర్గీయ
మాన్‌సింగ్ చేశాడు. కాని ఆ సూచ
నను ప్రభుత్వం త్రోసివేసింది.

శ్రీ మీనన్ లండన్ ప్రయాణం

కైరోనుండి వెళ్లవచ్చునని సూచన

బొంబాయి, సెప్టెం 17

పోర్టుఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రెసిడెంట్ నాసర్ ఆహ్వానంపై ఢిల్లీనుండి కైరో కు వెడుతూ నిన్నరాత్రి ఇక్కడికి వచ్చారు.

తాను ఆతరువాత లండన్‌కు వెళ్లవచ్చునని, కాని ఎప్పుడు ఏదనినిమిత్తము లండన్ వెళ్ళేదీ స్పష్టంగా చెప్పలేనని ఆయన కాంటాక్ట్ విమానాశ్రయంవద్ద విలేఖరులతో ముచ్చటిస్తూ తెలియజేశారు.

కైరోకు నిర్దిష్టమయిన పథకాలతో తానువెళ్ళడం లేదని గతశనివారంలో ప్రెసిడెంట్ నాసర్ వద్దనుండి తనకు ఆహ్వానంవచ్చినదనీ సూయజ్‌పై ఇటీవల పరిణామాల్ని పరిశీలించే నిమిత్తం యింతకుముందే తాను బయలుదేరలేక పోయానని ఆయనన్నారు.

ఆయావర్గాలలో విభేదాలు తీవ్రరూపందాల్చినందున సూయజ్ కాలువ పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినదని తాను లోగడ తెలియజేసిన అభిప్రాయాన్ని శ్రీ కృష్ణమీనన్ పునరుద్ఘాటించారు. అయినా ఇప్పటికీ ప్రశాంతంగా సూయజ్ సమస్యను పరిష్కరించవచ్చునని ఆయన అన్నారు.

"మీరు వాషింగ్టన్‌కు వెడుతారా? అని ప్రశ్నించగా లేదన్నారు

భారతప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ సమావేశం జరిగే అవకాశం ఉన్నట్లు తనకు తెలియదని కూడ ఆయనన్నారు.

ప్రకటన

నాక్లయింటు శ్రీ ముతుపూరి వెంటయ్య కిరాణా మర్చంటు విశాఖపట్నం వారు ఈ క్రింద చూపించిన ఆస్తిని కొనుటకు గాను బాకారం కాపురస్తుడు మెసర్స్ జె. వి. స్కోఫర్‌తో కంట్రాక్టు చేసుకొని కొనుటకునిశ్చయించినారు. కావున ఇట్టిఆస్తికి ఎవరికైన ఏవిధమయిన అమ్మకము మార్పు, తాకట్టు, దానము మొదలగు నట్టివి చేసి యున్న యెడల అట్టి వారు ఈ క్రింది అడ్రసుకు యీ తేదీనుండి వారము రోజుల లోపు తెలియ పరచవలెను. తదుపరి పూర్తి పైకము చెల్లించి రిజిష్టరు చేయించుకొనబడును. తదుపరిఎట్టిఆక్షేపణలు అంగీకరించబడవు.

ఆస్తి వివరము:-

విశాఖపట్నంలో అనంతగిరి శానిటోరియం రోడ్డు పైగల సర్వే నెం. 29 & 34 గలవి రెండు బంగ్లాలు మరియు అవుట్ హౌస్ మునిసిపల్ నెం. 1 నుండి 10/బి. 3.

ఇట్లు
కె. బి. స్వామి గుప్త.
అడ్వొకేట్
హైదరాబాద్-(న)

ఉన్నఖనం॥ భాద్రపదశు॥ త్రయోదశి
ఉ. 6-11 శత కె. 6-3
కు వ. 11-45 మొ; 1-30 వరకు.
(అనంత పద్మనాభ చతుర్దశి)

రజోగుణం

అద్భుత కార్యసాధన రజోగుణలక్షణం. అపారమైన కర్మానక్తి కలుగును. లోభాత్మకముగా అది ఉత్పన్నమగును. అంతట వాసనా విహారములు పెరుగును. ఒక దానిని విసర్జిస్తూ ఇంకొకదానిని సేకరిస్తూ పోవడం జరుగుతూ వుంటుంది. చివర కేదియు చేజిక్కదు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3284

1956 సెప్టెంబర్ 18
మంగళవారము

రచయిత-ప్రచురణకర్త

నాగపూరు పట్టణమున ఒక సాహిత్య పరిషత్తు సమావేశములో ప్రసంగించుచు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రచయితలు మరియు ప్రచురణకర్తలమధ్య సహకారమును గూర్చి ప్రస్తావించిరి. చౌకబారు సాహిత్యమును ప్రజలకు అందజేయక, రచయితలతో సహకరించి మంచి గ్రంథాలను ప్రచురించి, రచయితలకు న్యాయము కలుగజేయవలెనని రాష్ట్రపతి యీ ప్రసంగమున ఉద్ఘాటించిరి. స్వయముగా రాష్ట్రపతికూడ ఒక రచయిత. రచయితల యొక్క కష్టసుఖాలు వారికి బాగుగా తెలిసియున్నవి. దేశమునకు ఎటువంటి సాహిత్యము యీ నాడు అవసరమో అది కూడ వారికి బాగుగా తెలిసియున్నది. ఈ సంగతులు రెండు ప్రధానముగా వారి దృష్టిలోనున్నట్లు యీ ప్రసంగము వెల్లడిచేయుచున్నది.

మన దేశమున రచయితల పరిస్థితి అందరికి తెలిసియే యున్నది. సాధారణముగా రచనా వ్యాసంగముకల వ్యక్తి యొక్కువ ధనవంతుడుగా నుండడు. తన పుస్తకాలను తానే అచ్చువేసికొని, విక్రయముయొక్క యేర్పాటును చేసికొనగల రచయితలు మన దేశమున నూటికి ఒకరైననున్నారని గట్టిగాచెప్పజాలము. అసలు పుస్తకాలకు, అందులో చౌకబారు తరగతికి చెందని సాహిత్యమును కొని చదువువారి సంఖ్య మన దేశములో బహు స్వల్పము. అక్షరాస్యులు నూటికి పన్నెండుకు మించని దేశమున, చాల తక్కువ ఆర్థిక ప్రమాణములోకూడిన జీవనము గల దేశమున, పుస్తకాలను కొని చదువువారి సంఖ్య యెక్కువగా నుండకపోవుటలో కూడ ఆశ్చర్యములేదు. అయితే యీ పరిస్థితివలన రచయితలకు (సాధ్యమైనంత తక్కువ) అన్యాయము కలుగనట్లుగా చూడవలసిన అవసరము యీనాడు మన దేశమున మిక్కిలిగా నున్నది.

విదేశాలలో రచనా వ్యాసంగము ఆర్థికముగాకూడ లాభదాయకమైన వృత్తిగా నున్నది. రచయితలు తమ జీవనోపాధి కొరకు మరొక వృత్తిమీద ఆధారపడవలసిన పరిస్థితి ఇంగ్లండు అమెరికాలవంటి దేశాలలో లేదు. కాని మన దేశమున రచన యీనాటికిని ప్రతిఫలము కోరగూడనట్టి స్వార్థమైన దేశసేవగా మాత్రమే పరిగణింపబడుచున్నది. రచయితకు గాలితో ఆకలి దీర్చుకొనుమహత్వము లేకపోవుట సర్వజనులకు తెలిసిన సంగతి. ప్రచురణకర్తలు యీ సత్యమును గుర్తించవలసియున్నది.

ఒక మంచి గ్రంథము లోకముయొక్క వెలుతురు చూచుటయే మహాభాగ్యమని తలంచబడుచున్నది. తన పుస్తకము అచ్చయినచో అదియే పదివేలని సాధారణముగా రచయిత భావించుట జరుగుచున్నది. ఇందువలన పుస్తకము ముద్రితమగుట కొరకు ప్రచురణకర్తల షరతులను కనులు మూసికొని రచయితలు ఆమోదించుట జరుగుచున్నది. ప్రచురణ కర్తలకుగూడ వారి ప్రత్యేక సమస్యలు లేకపోలేదు; పాఠ్య పుస్తకాలు తప్ప యితర పుస్తకాల విక్రయానికి యెక్కువగా అవకాశము లేకపోవుటచేత, పాఠ్య పుస్తకాల శ్రేణికి చెందని సాహిత్యమును ప్రకటించుట లాభసాటి బేరము కాకపోవుటచేత గ్రంథకర్తలకు తగినంత ప్రతిఫలము యీయకపోవచ్చును. ఈ కారణాల వలననైనను రచయితకు ఆర్థికముగా అన్యాయము జరుగుట; ఉత్తమ వాఙ్మయము ప్రకటితము కాకపోవుట సమర్థనీయము కాజాలదు. ఈ సంగతిని ప్రచురణకర్తలు, ప్రభుత్వము గమనించి రచయితలకు న్యాయము జరుగునట్లు చూడవలసి యున్నది.

మన దేశములో అనేక వ్యాపారాలు జరుగుచున్నవి. ఒక్క పుస్తకాల వ్యాపారము మీద తప్ప ఇంక యే వ్యాపారములోగూడ నూటికి ఇరువదియైదుమంది ముప్పదిమూడు, నలుబదివరకు కమీషనుయిచ్చు పద్ధతిలేదు. ఇది రచయితల యొక్క పరిస్థితిని చక్కగా వివరించుచున్నది. మొత్తము మీద ఆర్థికముగా రచయితలకు సరియైన ప్రతిఫలము లభింపజేసి, దేశానికి అవసరమైన ఉత్తమ వాఙ్మయ ప్రకటనమునకు ప్రోత్సాహము కలుగజేయవలసిన ఆవశ్యకత యీనాడు మన దేశమున యెంతయో కలదు.

ప్రజా స్వామ్యం వర్ధిల్లాలంటే క్రమ శిక్షణ అత్యవసరం

కాంగ్రెసు కార్యకర్తలకు వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డిగారి విజ్ఞప్తి

నిజామాబాద్, సెప్టెం 17

ప్రజా స్వామ్య వ్యవస్థ సక్రమరీతిలో వర్ధిల్లాలంటే పార్టీ క్రమ శిక్షణ అత్యవసరమని హైద్రాబాద్ వ్యవసాయ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారు నిన్న యిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

"పంచాయితీ జనరల్ ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెసు టికెట్లకై దరఖాస్తుచేసిన కాంగ్రెసు కార్యకర్తలలో కొందరికి టికెట్లు దొరకకపోవచ్చు అయితే అది ఎవరికీ ఆందోళన కల్గించరాదు. ఈ విషయమై మనం పైనుండి వచ్చే నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి", అని ఆయనన్నారు.

కాంగ్రెసు అభ్యర్థుల్ని పెద్ద మెజారిటీతో గెలిపించవలసిందిగా ఆయన కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

ఐదేండ్ల వరకూ ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని కొనసాగించే అవకాశం ఉన్నదని డా॥ చెన్నారెడ్డిగారన్నారు- ఈ ఐదేండ్లలో తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రాంతంలోని తమ సోదరులతో సమానస్థాయిలోనికి వచ్చేటట్లు ఈ ఐదేండ్లలో కృషి జరగాలని ఆయనన్నారు- లోక సహాయక సేనా శిబిరం

డా॥ చెన్నారెడ్డిగారు శనివారం నాడు యిక్కడ లోక సహాయక సేనా శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు- సుమారు 500 మంది యువకులకు ఈ శిబిరంలో ఒక నెలపాటు శిక్షణ లభిస్తుంది-

సెకండరీ పాఠశాలలలో శాస్త్ర విద్యా బోధన

విదేశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ

న్యూఢిల్లీ, సెప్టెం 17

సెకండరీ పాఠశాలలలోనూ, అధ్యాపక శిక్షణ కళాశాలలలోను శాస్త్ర విషయాలను బోధించే అధ్యాపకులను శిక్షణ నిమిత్తం విదేశాలకు పంపేందుకు ఒకపథకం రూపొందించబడింది. ఈపథకం క్రింద 40 మంది అధ్యాపకులు శిక్షణ నిమిత్తం బ్రిటను, కెనడా దేశాలకు పంపబడతారు. ఈ పథకం క్రింద కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్ణయించిన ఎనమండుగురు అధ్యాపకులు మొదటి వర్గంగా యీ సాయంత్రం విదేశాలకు బయలుదేరుతున్నారు.

శ్రీ ఎక్బాల్ చంద్

హైద్రాబాద్, సెప్టెం 17

శ్రీఎక్బాల్‌చంద్ ఆయిల్ మరియు నేచురల్ గ్యాస్ కమీషన్ కార్యదర్శిగా బదలీ స్వీకారం చేయడానికి నిన్నసాయంత్రమే జి. జి. ఎక్స్ ప్రెస్‌లో డెహ్రాడూన్‌కు బయలుదేరివెళ్ళారు.

దేశంలోని ఆయిల్ మరియు గ్యాస్‌ల పరిశీలనకు యిటీవలే ఏర్పాటు చేయబడిన ఈ కమీషన్‌కు కేంద్ర సహజ సంపదల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా అధ్యక్షుడు.

ఢిల్లీలో యంత్రాల డిజైను వర్క్‌షాపు ఏర్పాటుకు నిర్ణయం

చిన్న పారిశ్రామిక వేత్తల సౌకర్యార్థం "పారిశ్రామిక ఎస్టేట్స్" నెలకొల్పు సంకల్పం

ప్రభుత్వ నిర్ణయాలపై నాయర్, వినాయకరావుల వివరణ

హైద్రాబాద్, సెప్టెం 17

కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక ఎస్టేట్‌లను నెలకొల్పి చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలు ఒక కేంద్రస్థలంలో చిన్నచిన్న పరిశ్రమల్ని నెలకొల్పడానికి కావలసిన సౌకర్యాల్ని కల్పించడానికి నిర్ణయించినట్లు ఆర్థిక, వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ నేడిక్కడ వెల్లడించారు.

నేటి ఉదయం "హుమాయిల్"లో జరిగిన అఖిలభారత లఘుపరిశ్రమల బోర్డు 7 వ సమావేశాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీ వినాయకరావు బోర్డు పారిశ్రామిక ఎస్టేట్‌లపట్ల చాల శ్రద్ధను కనబర్చినదనీ, అదే వికేంద్రీకరింపబడిన విధంగా పారిశ్రామికాభ్యున్నతికి ఉత్తమ పద్ధతి అనీ ఆయనన్నారు. కొన్ని నగరాలలోనే పరిశ్రమలు కేంద్రీకరింపబడడాన్ని కూడ అది తొలగిస్తుందనీ కొత్తగా పరిశ్రమను నెలకొల్పగోరే చిన్న పెట్టుబడిదారునికి తగు స్థలం లేకపోవడం' క్రెడిట్ సౌకర్యాలలో యిబ్బందులు మున్నగునవి ఎదురవుతాయి. పవర్, నీరు పొందడంలో కూడ యిబ్బందులేర్పడుతుంది. అన్నిరాష్ట్రాలూ ఈ సహాయంనుండి ప్రయోజనాన్ని పొందగలవనే ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

త్వరలో హైద్రాబాద్‌లో ఒక పారిశ్రామిక ఎస్టేట్‌ను నెలకొల్పడానికి సంకల్పించబడినట్లు మంత్రి వెల్లడించారు.

లఘు మరియు మధ్యతరహా పరిశ్రమల మధ్య ఎక్కువ విభేదం లేదని మంత్రి అన్నారు. చిన్న పరిశ్రమ అంటే రు. 5 లక్షలకు ఎక్కువ పెట్టుబడి లేకుండా పవర్‌తో 50మంది పవర్ లేకుండా 100 మంది పనివారిని నియమించే సంస్థ అన్నారు. పరికరాలు, ఉత్పత్తి విధానంలో మెరుగులు రావాలన్నారు.

గత రెండేళ్ళుగా లఘుపరిశ్రమల బోర్డు గైకొన్న చర్యల్ని వివరిస్తూ అనేక సంచార వర్క్‌షాపుల్ని ప్రారంభించడం, మిషనరీకొనుగోలు మార్కెటింగ్‌కు కార్పొరేషన్లు, చిన్న పరిశ్రమలకు పరపతి సౌకర్యాల్ని పెంపొందించడం శిక్షణకు సౌకర్యాలు మున్నగునవి భవిష్యత్ కార్యక్రమంలో చేరి ఉన్నవన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో లఘు మరియు కుటీర పరిశ్రమలకు చాల ముఖ్యమైన స్థానం యివ్వబడిందని ఆయనన్నారు. హైద్రాబాద్ రాష్ట్రంలో లఘు మరియు కుటీరపరిశ్రమలకుగాను కేటాయింపబడిన రు. 6 కోట్లలో రు. 2.4కోట్లు లఘు పరిశ్రమలకు కేటాయింపబడినవన్నారు. అవసరమైతే ఈ మొత్తాన్ని పెంచిందవచ్చు. నిరుద్యోగసమస్య పెరిగినప్పుడు లక్షలాది ప్రజలకునని కల్పించేవి ఈ లఘు మరియు కుటీర పరిశ్రమలే. శ్రేయోరాజ్య స్థాపనకు వికేంద్రీకృత పద్ధతుల్ని ప్రయోగించాలని ఆయనన్నారు.

ప్రభుత్వ సెంట్రల్ స్టోర్సు కొనుగోలు విధానాన్ని ప్రస్తావించి ప్రభుత్వ శాఖలకు వస్తువుల్ని కొనేటప్పుడు సెంట్రల్ స్టోర్సు పర్చేజీ శాఖ నరకుల నాణ్యాన్ని, ధరల్ని పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. కుటీర మరియు లఘుపరిశ్రమలు ఉత్పత్తిచేసిన రు. 25,50,000 విలువైన వస్తువుల్ని ఈశాఖ 1955-56లో కొన్నదని మంత్రి అన్నారు.

"లఘు పరిశ్రమల బోర్డు కార్యక్రమాల ప్రచారానికికూడ తగునిధి ఉంది. చిన్నచిన్న ఉత్పత్తి దారులకు సహాయం చేసేటట్లు ఈ విషయమై తగు శ్రద్ధగైకొనాలి" అని మంత్రి అన్నారు.

సెప్టెంబర్ 19 వ తేదీవరకూ కొనసాగగల ఈ సమావేశంలో ఆంధ్ర, ఒరిస్సా, తిరువాన్కూర్-కొచ్చిన్, కాశ్మీర్, సౌరాష్ట్ర, మద్రాసు, అస్సాం, బీహార్, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, హైద్రాబాద్‌ల నుండి 50 మంది ప్రతినిధులు హాజరైనారు.

శ్రీ పి. గోవిందన్ నాయర్ ప్రసంగం

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి, ఈబోర్డు

(3 వ పేజీ చూడుడు)

శతవృద్ధులు

మాస్కో, సెప్టెం 17

జార్జియా, అర్మేనియాలలో నివసించే రష్యాకొండజాతి గొల్లవారు, స్త్రీలు కాకాపోరులుగానాని, బ్రహ్మచారులు గానాని లేకుంటే 100 సంవత్సరాలకు పైబడి జీవించడానికి ఎక్కువ అవకాశాలున్నవని సోవియట్ పత్రిక "ఓగో నియోక్" ప్రకటించినది.

సోవియట్ రష్యాలో సుమారు 40,000 మంది శతవృద్ధులున్నారని ఆ పత్రిక పేర్కొన్నది- వారెవ్వరూ సన్యాసులుగాని, కాకాపోరులుగాని కారట.

శతవృద్ధులలో అధిక సంఖ్యాకులు స్త్రీలేనట.

యాగోర్ కోలోయిన్ అనే అతడు తన 156వ జన్మదినోత్సవాన్ని జరుపుకొన్నాడు- ఆ తరువాతిస్థానం 151 ఏండ్ల కెలాడాగుస్సినోవ్‌కు వస్తుంది.

చాలమంది శతవృద్ధులు మునలి తనంవలన వచ్చే బలహీనతకు లోనుగారని ఆ పత్రిక పేర్కొన్నది.

యు.పి. బీహార్‌లో అధికవర్షం

న్యూఢిల్లీ, సెప్టెం 17

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వారణాసి కేంటోన్‌మెంటులో 12,13 తేదీలలో సుమారు 13 దుక్కులవర్షమూ, అలాహాబాద్‌లో సుమారు ఏడు దుక్కుల వర్షమూ పడిందనీ, 13 వ తేదీ ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకూ అలహాబాదులో 10దుక్కుల వర్షము పడిందనీ కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థ ప్రకటించింది.

బీహారు రాష్ట్రంలో దీఘావద్ద గంగానది నీటిమట్టం 166.51 ఉందని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

రాష్ట్రం విభజించబడుతున్నందున కార్మికులకు యిప్పుడే ఏమీచేయలేము

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావు వివరణ

హైద్రాబాద్, సెప్టెం 17

రాష్ట్ర పబ్లిక్ సంఘానికి అనుబంధింపబడియున్న 17 సంఘాలకు చెందిన సుమారు 7000 కార్మికులు మొన్న సాయంత్రం ధర్నా చేశారు.

వారు నగరంలోని ముఖ్య వీధులనుండా నినాదాలు చేసుకొంటూ ముఖ్యమంత్రి నివాస గృహమైన పబ్లిక్ గార్డెన్ చేరుకొన్నారు.

కార్మికుల తరఫున శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్, జి. గోవిందసింగ్, మహబూబ్ ఖాన్, అన్వర్ బైగ్, సయ్యద్‌నూర్ ముఖ్యమంత్రిని కలిసి కార్మికులఅభ్యర్థనల్ని గురించి చర్చించారు.

ముఖ్యమంత్రి కార్మికుల పరిస్థితి పట్ల సానుభూతి ప్రకటించారనీ, ప్రయివేటు రంగంలోని కొందరు కార్మికులకు ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులకంటె ఎక్కువ వేతనాలులభిస్తున్నవని అంగీకరించారనీ తెలుస్తున్నది. కాని రాష్ట్రం విభజించబడుతున్నందునవలనా, డబ్బులేనందునవలనా ఈ విషయమై ప్రస్తుతం ఏమీచేయజాలనని ఆయనన్నారు. ఈ సమస్యల్ని పరిశీలించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుందనీ, దాని నివేదికను ఆయా ప్రభుత్వాలు అమలు జరపగలవని తాను ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

ఆ తరువాత కార్మిక నాయకులు ముఖ్యమంత్రిలో తామువిరిసిన చర్చల సారాంశాన్ని బయటనిలబడియున్న కార్మికులకు వివరించారు. వారు యిండ్లకు బయలుదేరేటప్పటికి రాత్రి 1 గంట అయింది.

అంతర్జాతీయ స్త్రీరహపారిశ్రామిక సమావేశం

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 17

ఈ నెల 24వ తేదీనుంది 28వ తేదీ వరకూ రోమ్‌లో జరిగే అంతర్జాతీయ స్త్రీరహపారిశ్రామిక సమావేశంలో పాల్గొనేందుకు భారతప్రభుత్వ పారిశ్రమిక పరిశోధనశాఖ డైరెక్టరు, డా॥ కె-సి- జేన్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం రోమ్‌కు బయలుదేరుతోంది.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ మహాసభ

న్యూఢిల్లీ, సెప్టెం 17

ప్రపంచ వైజ్ఞానిక సంస్థమహాసభ కాలూకు అనుసంధాన కార్యాలయం ఈ వారం మొదట్లో న్యూఢిల్లీలోని కింగ్ ఎడ్వర్డు రోడ్డులో ఉన్న కొత్త సెక్రటేరియటు భవనానికి బదిలీ చేయబడింది- ప్రపంచ వైజ్ఞానికసంస్థ నవ సమావేశ సభ నవంబరులో ప్రారంభమౌతున్న విషయం పాఠకులు ఎరిగిందే- ఆరు అంతస్థులుగల ఈ భవనం 40 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించబడింది- ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కాలూకు ఉద్యోగుల మొదటి జట్టు న్యూఢిల్లీకి ఈవారాంతంలో చేరుకోగలరని తెలుస్తున్నది- ఈ భవనంలో ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సిబ్బందికి సుమారు 250గదులు కేటాయించబడ్డాయి. అంతేకాక సభా మందిరం, వినోద మందిరాలు, పుస్తకాగారం మొదలైన వాటికి కూడా ఇందులో ఏర్పాట్లు చేయబడ్డాయి.

తొలి పరమాణుశక్తి నౌక

విద్యుదుత్పత్తి యంత్రాన్ని నిర్మించే వైనం

వాషింగ్టన్, సెప్టెంబర్ 17

ప్రపంచంలోకల్లా పరమాణువిద్యుచ్ఛక్తితో నడిచే మొట్టమొదటి నౌకకుఅణువిద్యుదుత్పత్తియంత్రాన్ని నిర్మించడానికిగాను పేట్స్ బర్గ్‌కు చెందినవెస్టింగ్‌హౌస్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్‌కు అమెరికా 1,63,35,305 డాలర్ల కాంట్రాక్టు నిచ్చింది.

యాటమిక్ రియాక్టర్‌ను, అణియాక్టర్‌ను ఉంచడానికి కావలసిన క్లిష్టమైన యంత్ర సామగ్రిని ఈ సంస్థ అందజేస్తుంది. పరమాణుశక్తి సంఘం వారు, నౌకా నిర్మాణ శాఖవారు పరమాణు విద్యుదుత్పత్తి యంత్రపు డిజైనును తయారుచేసి రూపొందిస్తున్నారు.

అసలు ఈ మ్యూజియం నౌకను టెలిహోమ్ ఉక్కు కంపెనీవారు క్విన్సీ (మెసాచుసెట్స్)వద్ద నిర్మిస్తారు- మొత్తం 8,75,00,000 ఖరీదయే ఈ నౌకా 11,000 టన్నుల బరువుంటే తేలిక రకం మ్యూజియం.

ఈ మ్యూజియం ఇంజను ప్రస్తుతం తయారులోవున్న నౌక సంబంధమైన రియాక్టర్లలో పెద్దది. సుమారు 40,000 అశ్వశక్తి కలిగివుంటుంది.

ఇండియాలో ప్రపంచ సాంస్కృతికసంఘం కార్యక్రమానికి సహాయపడనున్న డేనిష్ మానవ తత్త్వ శాస్త్రవేత్త

కోపెన్‌హేగన్, సెప్టెం 17

కోపెన్‌హేగన్ పురపాలకసంఘ పాఠశాలల మానవ తత్త్వశాస్త్ర సమాచారశాఖ ఉప ముఖ్యుడైన టి. కె. సింగ్ స్కాల్డ్ ఇండియాలో నాలుగు సంవత్సరాలపాటు పనిచేయడానికిగాను నియమించబడినట్లు మిత్రరాజ్యసమితి విద్యాశాస్త్ర విజ్ఞాన సాంస్కృతిక సంఘం ప్రకటించింది. హైస్కూళ్ళలో విద్యాబోధనకు సంబంధించిన సూచనలను తయారుచేసే విషయంలో భారతీయ విద్యామంత్రిత్వశాఖ వారికి ఆయనతోడ్పడుతారు. పరీక్షా విధానాన్ని కూడ పరిచడానికిగాను ప్రయోగాలుకూడా పొందించడం కాని, జరిపి చూడడం కాని ఆయన చేస్తారు కూడాను.

కాశ్మీర్ రక్షణ, అభివృద్ధులకు ఇండియా ఎట్టిత్యాగానైనా చేస్తుంది

రక్షణ మంత్రి డా॥ కట్జూ ఉద్ఘాటన

జమ్ము

శ్రీనగర్, సెప్టెం 17

కాశ్మీర్ రక్షణ, అభివృద్ధుల నిమిత్తం భారతదేశం యెట్టి త్యాగానికైనా వెనుదీయదని భారత ప్రభుత్వ రక్షణ శాఖామంత్రి డా॥ కె.ఎన్. కట్జూ నేడిక్కడబారాములవద్ద ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

"సుందరమైన మనకాశ్మీర్ ఎప్పటికి భారతదేశ అంతర్భాగంగానే ఉంటుంది. ఈరాష్ట్రప్రజలకు దేశంలోని ఇతరప్రాంతాల ప్రజలకుమధ్య ప్రేమ, సామాన్యఆదర్శాలుఉన్నవి" అని డా॥ కట్జూ అన్నారు.

కాశ్మీర్ భారత దేశ భాగంగా అన్నివిధాలా అభివృద్ధిని సాధిస్తున్నదని ఆయనన్నారు. ఇండియా ఇప్పటికీ పరిపాలిస్తున్న సహాయంనుండి కాశ్మీర్ ప్రజలు పూర్తిప్రయోజనాన్ని పొందితమ జీవనస్థాయిని పెంపొందించుకోవలసిందిగా డా॥ కట్జూ ఉద్బోధించారు.

కాశ్మీర్‌లో త్వరితగతిని విద్యావ్యాప్తి జరగడం తనకు సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు- హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు భారతమాతపుత్రులనీ అందరూ కలసి మెలసి ఉండాలని ఆయన అన్నారు-

"మనం అందరమూ భారతదేశ సౌభాగ్యానికి కృషి చేయవలసిఉంది- కాశ్మీరీయులు కళ, సాహిత్యంలో చాల పురోగమించారు" అని డా॥ కట్జూ అన్నారు.

ఈసందర్భంలో కాశ్మీరు ప్రధాని బక్షీ గులాంమహ్మద్ ప్రసంగిస్తూ ఇండో-కాశ్మీరు సంబంధాల్నెవరూ భగ్నపరచలేరన్నారు. 'కాశ్మీరు అభివృద్ధిని యెవరూ తగ్గించలేరు. కాశ్మీరు రాష్ట్రం భారతదేశ అంతర్భాగం. మీకూ భారత దేశంతో కాటే యిది పురోగమించగలదు" అని ఆయన అన్నారు.

[illegible] ప్రై)
[illegible]రు 19
[illegible]ష్ (వి)7.00(తె-[illegible]కు వివరణ ఎమ్-[illegible]చారి,7-45(క-వా), [illegible]వా), 8-15 (హిం-వా), [illegible] కానన్, ఖయాల్ లలిత్ [illegible]త్, దృత్, 9-00 ప్రసార [illegible]ప్తి.

మ॥12-30 వాద్యసంగీత్ (వి)12-50 (సు-వా),1-00నమాజ్ (వి)1-10గాన మంజరి (వి) 1-50 (తె-వా), 2-00 ప్రసారసమాప్తి.

3 - 45 పాఠశాల కార్యక్రమాలు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 సి. బి. ఆర్. పాటుర్తి: గీతావళి, 5-40 స్థానిక ప్రకటనలు, 5.45 కర్ణాటక సంగీతకచేరీ 6-00 కన్నడమున కార్యక్రమము, 6 - 30 గ్రామసీమగ్రామాభ్యుదయము, గ్రామ సేవకుతో పరిచయము జానపదగీయం(వి) వార్తలు, అభిప్రాయములు సమాధానములు, వాతావరణము 7-00 (తె-వా),7-15గ్రామసీమ నీతాకల్యాణము పురాణము 7-30 సంస్కృత కార్యక్రమము,కర్పూరమంజరి (రాజశేఖర) పద్యంగము ఎస్.సూర్యనారాయణశాస్త్రి, 7 - 45 కీర్తనారంగం సమీక్ష అంతా 7-55జలతరంగం(వి) 8-00 అమరసంగీతము నాటిక రచన: రవి (విజయవాడనుండి రిలే) 8-30 జాతీయ కార్యక్రమం 8-50 సి. బి. ఆర్. పాటుర్తి: గీతావళి, 9-00 (ఆ-వా), 9-15 (ఉ-వా), 9-30ఎమ్. సీతారామానుజాచారి, 10-00హిందూస్థానీ సంగీతము (బొంబాయి నుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

పొగాకు ఉత్పత్తి పెరుగుదల

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 17

దేశ వ్యాప్తంగా జరిగిన పొగాకు పంట తుది అంచనా ప్రకారం 1955-56వ సంవత్సరంలో 9,21,000 ఎకరాలలో పొగాకు పంట వేయబడిందని 2,19,000 టన్నుల పొగాకు పండుతుందని తెలుస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక గణాంకశాఖ డైరెక్టర్ కార్యాలయం యీ వేళ ప్రకటించింది. 1955-56లో అంతకు పూర్వం సంవత్సరంకంటే పంటవిస్తీర్ణం సూటికి 8.9 పంతులు అంటే 75 వేల ఎకరాలూ, ఉత్పత్తి సూటికి 6.1 పంతులు అంటే 15 వేల టన్నులూ హెచ్చిందనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

రెడ్డి హాస్టలు విద్యార్థుల సమావేశంలో అయ్యంగార్ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెం 17

లోకసభ స్పీకర్ శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగార్ సెప్టెంబర్ 15 వ తేదీ ఉదయం రెడ్డి హాస్టలు విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు. ఇంతకు ముందు రెడ్డి సమితి ఉపాధ్యక్షుడు శ్రీ విద్యాసాగర్ రెడ్డి స్వీకరణ ఆహ్వానించారు. ప్రజా సేవలోనూ, ప్రజా జీవనంలోనూ విద్యార్థులకు నేడున్న అవకాశాలు చాల ఎక్కువ అని అయ్యంగార్ అన్నారు.

వై. ఎం. ఆర్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నాగసాయన రెడ్డి వందన సమర్పణం చేశారు.

కరీంనగరంలో రైతుల ప్రదర్శన

తమ యిబ్బందుల్ని తెలియజేస్తూ కలక్టర్‌కు మెమోరాండం

హైదరాబాద్, సెప్టెంబర్ 17

కరీంనగరం తాలూకాకు చెందిన సుమారు 3,000 మంది రైతులు సెప్టెంబర్ 14వ తేదీన ఒక ప్రదర్శనాన్ని జరిపి కలక్టర్ వద్దకు ఊరేగింపులో వెళ్ళి తమ యిబ్బందులపై ఒక మెమోరాండం సమర్పించారు. భూములనుండి వేదఖలీలు జరగడానికి వ్యతిరేకంగా వారు తమ యిబ్బందుల్ని వివరించారు.

ఈ ఊరేగింపుకు రాష్ట్రసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పి. నర్సింగరావు, జిల్లా కిసాన్ సంఘాయత్ అధ్యక్షుడు శ్రీ ఎ. కిషన్‌రెడ్డి నాయకత్వం వహించారు. వీరు కలక్టర్‌నుకలసి వారి యిబ్బందుల్ని గురించి చర్చించారు. పెంటకాను ఆ యిబ్బందుల విషయమై ఆయా అధికారులతో చర్చలుజరిపి తగు న్యాయ చర్యలు సంబంధించిన విషయాల విషయమై ప్రభుత్వానికి నివేదించాలని అనుకున్నారు.

రైతుల యిబ్బందులలో కౌలుదార్ల వేదఖలీ, భూస్వాములకులతో కౌలుదార్లపై పోలీసు జులుం, పటేల్ పట్వారీలు చాల మందితమను బాధపెడుతున్నారనీ గ్రామాలలో ముఖ్యంగా హరిజనులలో గృహవసతి సమస్య మిక్కుటంగా ఉన్నదనీ, వ్యవసాయ కూలీలకు వేతనాలు తక్కువ చేరిఉన్నవి.

మహాదేవ్ సింగ్ ప్రసంగం

శ్రీ మహాదేవ్‌సింగ్ సెప్టెంబర్ 14వ తేదీన యిక్కడ జరిగిన రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ సోషలిజం, సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణాన్ని గురించి ఎక్కువగా ప్రసంగాలు చేస్తున్నా కాంగ్రెసు ప్రభుత్వం ఈ విషయమై చెప్పుకోదగ్గ పని ఏమీ జరగలేదన్నారు.

17,000 మంది కార్మికులు సమ్మె చేయనందిన విషయాన్ని ప్రస్తావించి కాంగ్రెసుఅధికారంలోకివచ్చినవాటి నుండి వారి జీతనంలో ఒక పైసాకూడ హెచ్చించబడలేదని, చాల ప్రైవేట్ సంస్థలలోని కార్మికులకు యీ కాస్త జీతాలు హెచ్చించబడినవనీ ఆయన న్నారు.

ఆసియా సోషలిస్టు మహాసభ

పి.ఎస్.పి.చే ఏర్పాట్ల పరిశీలన

బొంబాయి, సెప్టెంబర్ 17

భారత ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమైనప్పుడు నవంబరు ప్రారంభంలో బొంబాయిలో జరుగనున్న ఆసియా సోషలిస్టుమహాసభకు ఏర్పాట్లను పూర్తిచేసే విషయం పరిశీలించినది.

ఆహుమహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా పార్టీఅధ్యక్షుడు శ్రీగంగాశరణ్‌సింగ్ ఎన్నుకోబడినారు. జాతీయ కార్యవర్గ సభ్యులు ఆహ్వాన సంఘ సభ్యులుగా కూడా ఉంటారు.

మహాసభకు శ్రీజయప్రకాశ్ నారాయణ (నాయకుడు) శ్రీగంగాశరణ్‌సింగ్, అశోక మెహతా, శ్రీమతి సుచేతా కృపలానీ, బి. సి. ఘోష్, ప్రాంతాల ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు.

ఫ్రాంక్‌ఫర్టు వస్తు ప్రదర్శనం

భారతీయ శాల విశేషఆకర్షణ

బొంబాయి, సెప్టెంబరు 17

ఫ్రాంక్‌ఫర్టులో శరత్కాల వస్తు ప్రదర్శనంలో ఏర్పాటుచేయబడిన వస్తు ప్రదర్శనంలో భారతీయ శాలప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తున్నది. భారతదేశంలో తయారైన పట్టు, నూలు వస్త్రాలు,తోలువస్తువులు,తివాచీలు, కాఫీ, తేయాకు, జీడిపప్పు, సుగంధ ద్రవ్యాలు మొదలైనవి ప్రదర్శింపబడ్డాయి. ఆవస్తువులు జర్మనీలోని ఎగుమతి దిగుమతి వ్యాపారులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. భారతీయ శాలలో మోటి బిజినెస్ ఏర్పాట్లు చూడా చేయబడ్డాయి. జర్మన్ రేడియో భారతదేశ పరిశ్రమల్ని ప్రశంసించింది.

సంస్కృతంలేనిది తెలుగులేదు, జీవంలేదు

సాహిత్యగోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారి అభిభాషణ

హైదరాబాద్, సెప్టెంబర్ 16

భాషలోని శబ్దాలనుబట్టి జాతి నాగరకత, సంస్కృతి అభివ్యక్తమౌతాయి. సంస్కృత శబ్దాలుకలిసిన తెనుగులోనే నాగరకత గోచరిస్తుంది. అప్రమాణమైన దానికేవడు ప్రమాణం? కాలం అనంతమైనది. ఎప్పుడు ఏమార్పులువస్తాయో గమనించలేము. ఒకడేగా పట్టుకొన్నన్న భాషలోకి ఎన్నో మార్పులువస్తున్న వృద్ధులేలాది సంవత్సరాలుగా ఏమిజరిగిందో ఎలా తెలుస్తుంది? తాళాక్షరాలు వ్రాసిన చరిత్రాంశాలు మనకు ప్రమాణమా? తెలుగు దాగివిడ మాతృకనుండి వచ్చిందంటే నేను నమ్మను సంస్కృతంవేరు, తెలుగువేరు అనడం తప్పు. ఇకంతా మనల్ని పెద్దతోవ పట్టించాలని చేసేవాదం. రాద్ధాంతసిద్ధాంతాలువదలివేయండి సంస్కృతంలేకపోతే మనతెనుగుకు నాగరకతలేదు, చరిత్రలేదు, జీవంలేదు. గొప్పసారస్వతప్రక్రియశాలాలంటే సంస్కృతాన్ని స్వీకరించి తీరాలి" అని కవిసమ్రాట్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు నేటిసాయంత్రం తెలంగాణ రచయితల సంఘంఆధ్వర్యాన బాలాజీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారి అధ్యక్షతన జరిగిన సాహిత్యగోష్ఠిని ప్రారంభిస్తూ తెలిపారు.

ఇదే ఉపన్యాసంలో ఆయన శ్రీ పల్లా దుర్గయ్యగారు వ్రాసిన "గంగిరెద్దు" కావ్యావిష్కరణం కూడా జరిపారు.

శ్రీ సత్యనారాయణగారు దేశికవితనుగురించి ప్రస్తావించి దేశికవితలో సంస్కృత పదాలుండరాదని లేదు, ఆకవితలో కూడా సంస్కృత శబ్దాలున్నాయి.పొడిమాటలకూర్చే దేశికవిత అనడం పొరపాటయింది. దేశికవిత ఒక రసమార్గం. కావ్య ప్రకటనకు మార్గకవిత వాడేవారి సాధనలువేరు, దేశికవితవాడేవారి సాధనలువేరు శబ్దశక్తి, శబ్దశబలతలు ఆధారంగా మార్గకవిత పెంపొందితే,లయ ఛందస్సులాధారంగా దేశికవిత వర్ధిల్లింది. అనల్పేశ్వరగాలి, కాని దేశికవితకు దుర్వ్యాఖ్యలుచేశారు అని వివరించారు.

శ్రీ కాళోజీ నారాయణరావుగారు శ్రీదుర్గయ్యగారిని పరిచయం చేశారు. శ్రీవిశ్వనాథసత్యనారాయణగారు 'గంగిరెద్దు' కావ్యాన్ని ప్రశంసిస్తూ మార్గదేశికవితల ప్రసక్తి తెచ్చారు. ధ్వని వరసనిద్ధాంతాలు రెండూఅభిన్నం కావని కూడ ఆయన చెప్పారు. కావ్యం ఎప్పుడూ జీవితాన్ని బట్టే నిర్దేశింపబడుతుందని ఆయన అన్నారు.

శ్రీ దుర్గయ్యగారు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

తర్వాత కొత్తపల్లి వీరభద్రరావుగారు ప్రసంగిస్తూ సాహిత్యాలన్నింటి ఆత్మ ఒక్కటేనన్నారు. ఆయన ఆంధ్రభాష,సాహిత్యాలమీద ఆంగ్లభాష, సాహిత్యాల ప్రభావాన్ని సోదాహరణంగా వివరించారు.

శ్రీకేతవరపు రామకోటిశాస్త్రిగారు ఆత్మశ్రీయ కవిత్వాన్ని గురించి, శ్రీపేటూరి ఆనందమూర్తిగారు దళాపకారతత్వాన్ని గురించి, శ్రీదివాకర్ల వెంకటావధానిగారు చాటుధారనుగురించి ప్రసంగించారు.

సాహితీగోష్ఠి అనంతరం సోమంచి యజ్ఞన్న శాస్త్రిగారు రచించిన 'పెద్దమనుషులు' నాటిక శ్రీభాగి నారాయణమూర్తిగారి దర్శకత్వాన ప్రదర్శింపబడింది. శ్రీగోపాలరాజ భట్టాచార్యుల నృత్యప్రదర్శనలు జరిగాయి. [మా.వి]

పాలేరులో శిశు, పశు ప్రదర్శనాలు

ఖమ్మం, సెప్టెం 17

పాలేరు అభివృద్ధి బ్లాక్ యాజమాన్యంలో గతవారంలో శిశు మరియు పశు ప్రదర్శనలు జరిగినవి. రైతులకు పశువులకు సంబంధించిన అంశాలపై ప్రచారంగాలు చేయబడినవి.

సెప్టెంబర్ 9 వ తేదీన రెండు ప్రదర్శనలలోనూ ఖమ్మం కమిషనర్ శ్రీ ఎస్ మహ్మద్ అలీ పాలు బహుమతులు పంచారు. ఈ సందర్భంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది.

లేఖిని

గజవల్లి తాలూకాలో పంటల నష్టం

అయ్యా!

ఈ సంవత్సరము మునర్వసు మొదలు రెండు తెరిపి లేకుండా కురిసిన అధిక వర్షములవల్ల ప్రజలకు ముఖ్య ఆహార పదార్థమైన జొన్నకొన్న, పచ్చజొన్న పంటలుపూర్తిగా నష్టమైనవి. చాలా రోజులు సూర్యరశ్మిగానని యీ పైరులు పెంపుచెచ్చి యుర్రిబడి కంకులు వేయలేకపోయినవి. వేరుశనగ వగైరా పైరులుకూడ పూర్తిగా దెబ్బతిన్నవి.

ఈ తాలూకా యిటీవల వరకు జాగీరుదార్ల ఆధీనములో వుండి నీటి వనరులు లేక తరిపంటలుకూడ తక్కువగా వుండి ప్రజలు చాల బాధపడుచున్నారు.

గత సాలులోకూడ కరీఫ్ పంటలు పూపాయలో వేడావంకు మాత్రమే పండినవి. రబ్బీపంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. ఇట్టి స్థితిలో రైతులకు యేమినహాయము జరుగకపోగా అక్టోబరు తుది దినములలో చెరువులునిండి పరిపైర్లుచేయని భూములపైన పూర్తిశిస్తు వసూలు చేయుటకు జమాబందిలో సిద్దిపేట డివ్యూటీ కలెక్టరు విధించినారు. దానితో రైతాంగము బాధపడుచున్నది.

తిండిపదార్థములధరలుమిన్నంటుచున్నవి. ఇట్టి దుర్భరస్థితి అధికారులుగాని, అధికారులుగాని జాతన సభ్యులుగాని ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాలేదు.

మన స్టేటులో మెట్టపైరులుపండకపోయినను శిస్తులు తప్పక వసూలు చేయుదురు. దీని అర్థమేమిటో తెలియదు. ప్రక్కనున్న ఆంధ్రలోమెట్టపైరులునష్టమైన ప్రదేశములకు శిస్తులు రెమిషను యిచ్చుటగాని లేక అప్పులచేసి మరునటి సంవత్సరములో వసూలు చేయుటగాని జరుగుచున్నది. అట్టి ప్రదేశములకు విరివిగా తక్కావి ఋణములుకూడ యిచ్చుచున్నారు. చౌకధాన్యపు డిపోలు పెట్టుచున్నారు.

గత సాలులో యెన్ని వీసముల పంట పండినది గజవల్లి తాలూకా అధికార్లయొక్క రిపోర్టులు లెక్కలు పరీక్షించిన విశదమౌను.

గనుక ప్రభుత్వమువారు తాలవిలంబనముచేయక ఒక ప్రత్యేకాధికారిని నియమించి గత సాలులో కరీఫ్‌పంటలు యెన్ని వీసములుపండినవి, ఏయే సంవత్సరము యెంత పండగలదో తనిఖీ చేయించి రిపోర్టు తెప్పించుకొని శిస్తులు రెమిషను యిప్పించియు విరివిగా తక్కావీలు మంజూరు చేసి యు, చౌకధాన్యపు డిపోలు పెట్టించియు ప్రజలకు సహాయము చేయగలందులకు ప్రార్థిస్తుంది. ఇట్లు |

యం. వి. చౌదరి

కన్వీనరు, భారతసేవక్ సమాజ్

గజవల్లి 16-9-56

హైదరాబాదు ఆకాశవాణి కేంద్ర కార్యక్రమ సలహా సంఘం

న్యూఢిల్లీ, సెప్టెం 17

హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలోని కార్యక్రమాల సలహా సంఘంలో శ్రీ బకర్ అలీ మిర్జా సభ్యుడుగా నియమించబడినట్లు కేంద్ర రేడియో సమాచార శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

శ్రీ అలీ మిర్జా హైదరాబాదు పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు ఆయన హైదరాబాదులోని సాంస్కృతిక వ్యవహారాలతో సంబంధం కలవారు. పాండిత్య వారికి బహుమతులు పంచబడినవి. పాలేరు పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అధ్యక్షతలో ఒకసభ జరిగింది

వాడవాడ వ్యాపారులు

గుబ్బాబుచ్చయ్యగారి

కాంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కల్దారు రోడ్డు)

హుయిద్రాబాద్, 17-9-1956

120 రోజుల పల్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	51-0-0	52-8-0
సంబర్లు	52-8-0	54-0-0
సాంబర్లు	62-8-0	64-0-0
నూకలు	41-0-0	43-8-0
వరంగల్ సాంబ	63-8-0	65-0-0
కందులు పెద్దవి	47-0-0	51-0-0
కందులుచిన్నవి	42-0-0	44-0-0
మినుములు	56-0-0	56-13-0
పెసరలు	40-0-0	42-0-0
శెనగలు	40-0-0	45-0-0
తెల్లజొన్నలు	46-0-0	52-0-0
పచ్చజొన్నలు	40-0-0	43-0-0
మిరపకాయలు	180-0-0	235-0-0
తొడుమిర్చి	155-0-0	172-0-0
పసుపు	80-0-0	84-0-0
పెనట్లు	30-0-0	46-8-0
ఉల్లిగడ్డ కొత్తది	8-0-0	11-0-0
బంగాళదుంప కొత్తది	52 0-0	61-0-0
కుసుమలు		
తెల్లనువ్వులు	110-0-0	120-0-0
ఇలాతివలుకుచి॥ (సం॥ 1. 8)		57-0-0
తోఫుసక్కరి (సం॥ 1 8)		68-8-0
ఆముదాలు	54-0-0	54-8-0
పెద్దకందిపప్పు		62-0-0
చిన్నకందిపప్పు	56-14-0	58-8-0
శనపప్పు	51-0-0	52-0-0
పెసరపప్పు	55-0-0	60-0-0
మినుపపప్పు	63 0 0	64-0-0
లంకపిండి		44-0-0
ధనియాలు	75-0-0	78 12-0
పులుపలు		25-8-0
యిప్పపలుపు		46-8-0
యిప్పపలుపు		46-8-0
12 రోజుల పల్లాపు		
అల్లం	3-0-0	4-0-0
ఉల్లిగడ్డ	7-9-0	8-0-0
పల్కీసూపు		15-12-0
అలుగడ్డ		4-4-0
40 రోజుల పల్లాపు		
యెయ్యి	120-0-0	140-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

అంధులకు ఉద్యోగ నడుపాయాలు

ముస్సోరీలో గోష్ఠి ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెం 17

అంధులకు పునరావాస సౌకర్యాలు, ఉద్యోగ నడుపాయాలు కల్పించే విషయమై 1956సెప్టెంబర్ 24 నుంచి 29 వరకూ ముస్సోరీలో జరుగనున్న విద్వద్గోష్ఠిలో చర్చింపబడుతుంది. భారత ప్రభుత్వం ఆ గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నది. కేంద్ర విద్యా ఉపమంత్రి శాస్త్రి కాలేల్-శ్రీమాలి ఆగోష్ఠిని ప్రారంభిస్తారు.

అనేకమంది పండితులు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానుల సంఘాలు, కార్మిక సంస్థలు, సంఘ సేవా సంస్థల ప్రతినిధులు ఆ గోష్ఠిలో పాల్గొంటారు. తూర్పు, ఆగ్నేయాసియానుంచి అనేక మంది పరిశీలకులుకూడా రానున్నారు.

సక్రమమైన శిక్షణ పొందిన అంధులకు పరిశ్రమలు, వ్యవసాయం, వ్యాపారం, ఇతర వృత్తులలో ఉద్యోగాలు కల్పించాలనీ, అట్టి ఉద్యోగాలు పొందడానికి అంధులకు శిక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయాలుకూడా చర్చింపబడతాయి.

ఇట్టిగోష్ఠి జరగడం ఆసియాలో యిదే మొదటిసారి.

అధిక వర్షాలకు రవాణాలబంధ్

గ్రామ ప్రాంతాలనుండి వేరుపడిన బెనారస్

లక్నో, సెప్టెం 16

ఎడతెగని వర్షాల ఫలితముగా రోడ్డు, రైలు రవాణాలు నిలిచిపోవడంతో బెనారస్, మీర్జాపూరు జిల్లాలలోని ప్రజల జీవితం స్తంభించిపోయింది.

తవతీనది పొంగి పోవడం వలన గోరఖ్‌పూర్, దియోరియా ప్రాంతాలలో వరదల పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు కూడ వార్తలు వచ్చాయి.

బెనారస్ జిల్లాలోని గ్రాండ్ ట్రంక్ రోడ్డుకు చాలచోట్ల గండ్లుపడినవి. బెనారస్ నగరం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలనుండి వేరుచేయబడింది.

నేటి రాత్రి నేటి రాత్రి

4 వ సంయుక్త వారము

ఈ చిత్రమును మీరు చూచి యున్న యెడల మరల చూడవలయుననుగోరు అభిలాష కలుగును. చూడని యెడల నేడే చూచుటకు నిశ్చయించుకొనుడు. కుటుంబముతో చూడవలసిన చిత్రము.

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

(తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండాల.

సాగర్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

నవయుగ రిలీజ్.

6 వ సంయుక్త వారము.

ప్రజలు, ప్రేక్షకుల, మన్ననలుపొందిన మహత్తర చిత్రము

బ్లాక్ & వైట్ మువీస్ వారు సమర్పించు

"పాకెట్ మార్"

తా॥ దేవానంద్, గీతాబాలి, నాదిర, సుందర్, గోప.

అశోక్ మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Cima.) (రాజశ్రీ విడుదల)

సెప్టెంబర్ 21 వ తేది శుక్రవారము

గొప్ప విడుదల.

పుష్ప పిక్చర్స్ సమర్పించు

'ఇన్‌స్పెక్టర్'

తారలు: అశోక్‌కుమార్, గీతాబాలి, కె. ఎన్. సింగ్!

మనోహర్ సికింద్రాబాద్.

శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

20-9-56 గురువారము నుండి గొప్ప విడుదల.

ఎ. ఐ. పిక్చర్స్

"హాతింతాయ్ కా బేటా"

లేక

"నూర్-ఇ-యామన్"

తా॥ చిత్రా, నటరాయ, కృష్ణకుమారి, పేజ్, బాబూజీ.

రాయల్ కృష్ణ మినర్వా

హైద్రాబాద్ హైద్రాబాద్ సికింద్రాబాద్

మరియు పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్. రాయ్‌హనుమాన్ బోధన్.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ విడుదల.

Edited,Printed Published by N. Narotham Reddy
M.A at the Golkonda Publications Ltd, Hyderabad

హైద్రాబాద్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన

నెం. (24) తేది 14-9-1956.

హైద్రాబాద్ రాష్ట్రమున విడదగ్గిలలో ఇండస్ట్రీస్ సూపర్వైంట్ పదవికి నిమ్నజాతులు, నిమ్నతరగతులకు చెందిన అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ప్రకటన రాబోవుఖాళీకొఱకనిగ్రహించబడలేదు. ఈపదవికాలపరిమితి, పరిమితము లేని కాలమువరకు ఖాయముకానిది, ఖాయముచేసినయెడల వజీఫా దొరకును. నియమించబడు శాశ్వతిక ఉద్యోగులను సర్వీసునుండి తొలగించుటకు హైద్రాబాద్ సివిల్ సర్వీస్ నిబంధనలలోనున్న షరతులప్రకారము పదవినుండి తొలగించబడును. నియమించబడు అభ్యర్థి 2 సంవత్సరములు ప్రొబేషనుమీద పనిచేయుచు వెంటనే డ్యూటీలో ప్రవేశించి విదర్ జిల్లాలో పనిచేయవలెను. ఆర్డర్లు ముట్టినతేదీనుండి ఒకనెలలోపు డ్యూటీలోచేరనియెడల నియమించబడిన అభ్యర్థియొక్క ఆర్డర్లు రద్దుపరచబడుతును. ఎదేని ప్రత్యేక కారణమున్నట్లయిన ఈ గడువును పొడిగించవచ్చును. హైద్రాబాద్ రాష్ట్రమున 15 సం॥ అంతకుపైగా నివాసము కలిగిన భారతజాతీయులు. హైద్రాబాదు ప్రభుత్వమునే తొలగించబడినవారు ప్రభుత్వోద్యోగులుగా యున్నట్టి నిమ్నజాతులు, నిమ్నతరగతులు, పదవులను పూర్తిచేయు నిమిత్తమై అభ్యర్థులే అర్హులు. ఒక భార్యకంటె ఎక్కువ మంది కలిగినట్టి పురుషులు, ఒక భార్యను కలిగియున్న పురుషుని పెండ్లిచేసికొనిన స్త్రీలు అనర్హులు.

యోగ్యతలు:- గ్రాడ్యుయేట్, కాటేజి & స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అభివృద్ధికి సంబంధించిన ఎకనమిక్స్ లేక కామర్స్ లేక ఇంజనీరింగ్ లేక ఎదయిన టెక్నికల్ డిగ్రీనిపొందియున్న శాస్త్రముఖ్యత ఇవ్వబడును.

విధులు:- జిల్లాలయొక్క ఇండస్ట్రియల్ విషయముల అవసరములపైన జనరల్ సూపర్ విషన్ చేయవలెను. కాటేజి ఇండస్ట్రీస్‌లో నియమించబడిన ఆర్టిసనులగురించి స్టాటిస్టికల్ సమాచారము మరియు వారికి అవసరమయిన అసిస్టెన్స్ నిర్వహించవలెను. జిల్లాలలో ఉత్పత్తియొక్క ముందిచ్చడతులను అభివృద్ధిపరిచేరకముల ప్రదర్శనముల నిర్వహించవలెను. జిల్లాలలోని టెయిల్స్ & మెటల్స్ పట్టణయొక్క సూపర్ విషన్ శాస్త్రరీలు మొదలగునాని తనిఖీ. చేసిన అభివృద్ధి ప్రణాళికలపై సూపర్ విషన్ జిల్లాలలో వివిధ కాటేజి ఇండస్ట్రీస్‌ల గురించి స్టాటిస్టికల్ సమాచారమును సేకరించుట.

వేతనము:- బి. జి. రు. 250-450.

వయస్సు:- 1956 అక్టోబరు 5 వ తేదీకి 25 సం॥ తక్కువ 35 సం॥ ఎక్కువ యుండకూడదు.

నోటు:- గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్ల ప్రకారము హైద్రాబాదు ప్రభుత్వోద్యోగులు మరియు హైద్రాబాదు ప్రభుత్వముచే తొలగింపబడిన అభ్యర్థుల వయస్సు విషయములో రియాయతి ఉంటుంది.

సూచనలు గల నిర్ణీతదరఖాస్తుఫారములు యీ కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయువేళలయందు ఉ॥ 10-0 గం॥ నుండి సా॥ 3-0 గం॥ వరకు బి. జి. రు- 1/- నగదు కట్టినగాని లేక రు. 1/- కాస్టు పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని హైద్రాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్ పేర కాగితపేని హైద్రాబాదు స్టేట్ బ్యాంకుకు పంపిన పొందవచ్చును. (దెక్కులు, డ్రాఫ్టులు, స్టాంపులు, మనియార్డర్లు అంగీకరింపబడవు.) నిర్ణీత దరఖాస్తుఫారములు రు. 1-4 0) కాస్టుపోస్టల్ ఆర్డరు లో ఈ క్రింద సంతకము చేసినవారికి 1956 అక్టోబరు 5 వ తేదీకి మించకుండా పంపవలెను.

గవర్నమెంటు ఉద్యోగస్తులు తమ దరఖాస్తులను సరియైన మార్గముద్వారా పంపవలెను. ప్రభుత్వోద్యోగులు తమ స్వలాభముకొరకు నియమితఫారములమీద రెండు దరఖాస్తులు పంపవలెను. ఒక దరఖాస్తు అవసరమైన డాక్యుమెంట్లతో సరియైన మార్గముద్వారా యని నిర్ణయిచేస్తూ సరాసరి కమీషన్‌కు పంపవలెను. మిగతా వివరములకు ఈ క్రింద వారితో సంప్రదించవలెను.

కార్యదర్శి

పబ్లిక్ సర్వీస్ కమీషన్

పాయింజిల్ ప్రక్కన, సోమాజిగూడ, హైద్రాబాద్-(ద)-4.

హిప్నాటిజంతో శస్త్ర చికిత్స

షికాగో, సెప్టెం 17

ఒక వ్యక్తికి మైరం కమ్మించి (హిప్నాటైజ్డ్), అతడి పొరిత్తికి చేయబడిన శస్త్ర చికిత్సను గురించిన నివేదిక ఇక్కడి అమెరికా వైద్యుల సంఘ సమావేశం ఒకదానిలో వినిపించబడింది. విజయవంతంగా నిర్వహింపబడిన మొదటి శస్త్ర చికిత్స లలో ఇదే మొదటిదని దీనిని వర్ణిస్తున్నారు. ఈ శస్త్ర చికిత్సను పొందిన వ్యక్తి 25సంవత్సరాల వయసు స్త్రీ. పొరిత్తి కణితితో ఈమె బాధపడుతున్నది. ఈమెకు శస్త్ర చికిత్స జరిగి రెండున్నర గంటలపాటు గాఢంగా మైరం కమ్మించబడింది. లాస్ ఎంజిలిస్‌లోని సెడార్స్ ఆఫ్ లెబనాన్ హాస్పిటల్‌లో ఈ శస్త్ర చికిత్స జరిగింది. ఒక వారంరోజుల తరువాత ఆమె ఆసుపత్రిని వదలి వెళ్ళింది. అప్పుడు ఆమె "పరిస్థితి ఎంతో బాగా వుంది."

ఇంతకు పూర్వం, కడుపుకుచేసే శస్త్ర చికిత్స సందర్భంలోను, ఎపెండిక్స్ తొలగించే శస్త్ర చికిత్స సందర్భంలోను, రొమ్ము (చెస్టు)కు చేసే శస్త్ర చికిత్స సందర్భంలోను, కాలు చెయ్యి వగైరాలను తీసివేసే (ఎంప్యుటేషన్సు) శస్త్ర చికిత్స సందర్భంలోను మాత్రమే రోగికి ఈ రకంగా మత్తును కలిగించేవారు.

జనసంఘ అధ్యక్షుని అరెస్టు

నిషేధాజ్ఞను ధిక్కరించినందుకు

అమృతసర్, సెప్టెం 17

అఖిలభారత జనసంఘఅధ్యక్షుడు శ్రీ దేవప్రసాద్ ఘోష్ యిక్కడకు 18 మైళ్ళ దూరానగల జైంతిపూర్‌వద్ద నిన్న అరెస్టుచేయబడినారు. ఆయన అమృతసర్ జిల్లాలో ప్రవేశించ రాదనే నిషేధాజ్ఞను ధిక్కరించారు.

లండన్ సమావేశం

పాల్గొనడానికి ఇరాన్ నిర్ణయం

లండన్, సెప్టెంబర్ 16

వచ్చే బుధవారం లండన్‌లో ప్రారంభం కాబోయే సూయజ్ కాలువ వినియోగ దారుల సమావేశంలో ఇరాన్ పాల్గొనుటకు నిర్ణయించుకొన్నది. ఈజిప్టుకు సంప్రదింపులు జరుపుటానికి వెళ్లిన మెంబర్స్ కమిటీలో ఇరాన్ సభ్యత్వ దేశం గూడా.

శ్రీ సుహ్రావర్దీ

ఢాకా, సెప్టెం 17

పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ నేడు రాష్ట్ర శాసనసభలోని మైనారిటీ పార్టీల నాయకులతో చర్చలు జరిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో రెండురోజులపాటు పర్యటించిన తరువాత ప్రధాని నేడు కరాచీకి బయలుదేరి వెడుతున్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి

హైద్రాబాద్, సెప్టెంబరు 17

ఆంధ్ర ముఖ్యమంత్రి బి. గోపాలరెడ్డిగారు కర్నూలునుండి ఇక్కడికి వస్తూ బుహబూబ్ నగర్ సమీపంలో రైల్వే ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. వీరితోబాటు కలక్టర్ శ్రీనివాసన్ గూడా ఉండిరి.

మొన్న గోపాలరెడ్డిగారు తెలంగాణా రచయితల సంఘ ద్వితీయ వార్షికోత్సవాల ప్రారంభిస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ భగవంతంతో ఈ విశ్వవిద్యాలయ వ్యవహారాల చర్చించారు. స్థానిక తెలంగాణా రచయితల కలియుటయేకాక వీరు వైద్యమంత్రి నవాబ్ మెహిదినవాజ్ జంగ్‌తో కలిశారు. పన్నాలాల్ పిట్టీతో విందారగించిన తర్వాత నికింద్రాబాద్ క్లబ్‌లో జరుగు సన్మానానికి హాజరు అయినారు.

నిన్న సాయంత్రం వీరు విజయవాడా వెళ్ళారు అక్కడి నుండి ఆయన అధికార పర్యటనలో శ్రీకాకుళం వెడుతున్నారు.

ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు కూడ నిన్ననే యిక్కడి నుండి బయలుదేరి వెళ్ళిపోయారు.

కాలువద్వారా మామూలు రవాణా

కైరో, సెప్టెంబర్ 17

సూయజ్ కాలువపై నౌకాయానం నిన్న మామూలు ధోరణిలో ప్రారంభమైనది. సుమారు 22నౌకలు పోర్టుసైడ్‌నుండి సోత్ బౌండ్‌కు ప్రయాణమైనవి.

ఈజిప్టు వార్తాపత్రికలు కాలువ విషయమై విజయాన్ని సాధించినట్లు పేర్కొంటున్నవి.

విమానాలు ఎగురుతూండగానే వాటిలో పెట్రోలు నింపిన విమానం

వాషింగ్టన్, సెప్టెం 17

ఆకాశంలో ఎగురుతున్న నాలుగు యుద్ధ విమానాలకు ఒకేసారిగా పెట్రోలును తిరిగి నింపగల మొట్టమొదటి టాంకర్ విమానం ఆ పనిని విజయవంతంగా నిర్వహించింది. కాలిఫోర్నియా దక్షిణ తీరాన జరుగుతున్న వైమానిక చర్యల సందర్భంలో ఇది జరిగిందని నావికాశాఖవారు పత్రికటించారు. కొత్తగా నిర్మించబడిన "స్కైడివిండ్" అనబడే ఈ టాంకర్ ఆకాశంలో 10,000 అడుగుల ఎత్తున నాలుగు జెట్ యుద్ధవిమానాలకు పెట్రోలును విదునిమిషాలలోపు కాలంలో తిరిగి నింపింది.

పెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం, సిద్ధంబర్ బజార్ టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాదు, సెప్టెంబర్ 17

బంగారం	109- 0-0
అశోకచక్ర	103- 8-0
నవరత్న	68- 0-0
పెండి 100 తులా	172- 8-0
బిల్లర	1-12-0

ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులకు గృహవసతి

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిచే నగరంలోని భవనాల పరిశీలన

హైద్రాబాద్, సెప్టెం 16

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడిక్కడ విలేకరులతో ముచ్చటిస్తూ వచ్చేనెల మధ్య నుండి కర్నూలు తదితర ప్రదేశాల్లోనున్న ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు హయిద్రాబాద్‌కు తరలించబడగలవన్నారు.

నిన్న యిక్కడకు వచ్చిన శ్రీ గోపాలరెడ్డి ఆంధ్రప్రభుత్వం నియమించిన ప్రత్యేకఆఫీసర్ శ్రీ కె నరసింహంతో కలసి నగరంలోని కొన్ని భవనాలు స్థలాలు సందర్శించారు.

నవజీవన్‌నగర్‌లోని 700 గృహాలే గాక తక్కువ ఆదాయంగల వారికి నిర్మించబడిన 300 గృహాలు కూడ ఆంధ్రప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉండగలవన్నారు. వీనికొందరు ఉద్యోగులకు కాంట్రాక్టుగా కేటాయింపులో వసతి కల్పించవలసి ఉంటుంది. హయిద్రాబాదుకు తరలివచ్చే ఆంధ్ర ఉద్యోగులకు తగుసౌకర్యాలు కల్పించబడుతాయి.

బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు కేటాయించబడిన కొందరు హయిద్రాబాద్ ప్రభుత్వ ఉద్యోగులు ఆంధ్రకార్యాలయాలు, ఉద్యోగులు ఇక్కడికి వచ్చేముందే హయిద్రాబాద్‌నుండి వెళ్ళిపోగలరని భావించబడుతున్నది.

హైకోర్టు భవనం

ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు ఆంధ్ర అడిషనల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వరసింహారావు, రిజిస్ట్రార్ శ్రీ గణపతి తోనూ ఆంధ్రహైకోర్టును సందర్శించారు. ఈహైకోర్టు నవంబర్ 1 నుండి పనిచేయడంప్రారంభిస్తుందిఅప్పటినుండి ఆంధ్రహైకోర్టు అధికారం తెలంగాణకు కూడ విస్తరించబడుతుంది. ఆంధ్రహైకోర్టు గుంటూరునుండియిక్కడకు తరలించబడుతుంది. సెప్టెంబర్ 28 నుండి ఆ హైకోర్టు సెలవుపై మూసివేయబడుతుంది. ఈ సమయంలో హైకోర్టు కార్యాలయాలు, గ్రంథాలయం, ఉద్యోగులు, 200 మందికి పైగా అడ్వకేట్లు హైద్రాబాద్‌కు తరలివస్తారు. హైద్రాబాద్‌హైకోర్టు అక్టోబర్‌మధ్యనుండి పని విరమించవచ్చు. ఇప్పటికే హైకోర్టు కర్నూలు, మరాట్వాడా ప్రాంతాల డివిజన్‌బెంచి కేసుల్ని పరిష్కరించడం విరమించినది.

ప్రస్తుత హైకోర్టు భవనం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సరిపోదని భావించబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఎట్టి ఏర్పాట్లు జరగాలనే విషయాన్ని నేడు ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తి పరిశీలించారు.

ఈ లోగా హైద్రాబాద్ నగరం విస్తృత ఆంధ్రరాష్ట్ర రాజధానిగా తయారించబడుతున్నది. సెక్రటేరియట్ భవనంపై అంతస్తు నిర్మాణం చురుగ్గా సాగుతున్నది. అదే విధంగా అసెంబ్లీ భవనాన్ని విస్తరించే ప్రయత్నాలు జరుగుచున్నవి.

ఢిల్లీలో వర్క్‌షాపు

(శివ వాతరుయి-)

అధ్యక్షుడు అయిన శ్రీ పి. గోవిందన్ నాయర్ ప్రసంగిస్తూ యంత్రాలడిజైనును రూపొందించే ఒక వర్క్‌షాపును ఢిల్లీలోనూ, దాని శాఖలు రెంటిని ఇండియాలో పేరేచోట్ల నెలకొల్పిదక్కని యంత్ర పరికరాల్ని ఉత్పత్తిచేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినదని ప్రకటించారు.

ఆవర్క్‌షాపులు దిగుమతి చేసుకొనే యంత్రాల తీరులోనూ, కొత్త తీరులోనూ కూడా యంత్రాల్ని రూపొందిస్తుంది. పశ్చిమ జర్మన్ ప్రభుత్వం ఈవర్క్‌షాపులకు పరికరాన్ని, సాంకేతిక నిపుణుల్ని పంపించడానికి వాగ్దానంచేసింది. పారిశ్రామిక సంస్థలలోనున్న పారిశ్రామిక నేత్తల ఉత్పత్తిదారులకోరకు వ్యాపారనిర్వహణవిషయమై ఒక కోర్సునుప్రారంభించడానికి కూడా నిర్ణయించబడిందని ఆయనన్నారు. 200 మంది ఆఫీసర్లకు శిక్షణయివ్వాలని నిర్ణయించబడింది.

కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో ఆర్థికాంశాల దర్యాప్తు సంఘ సభ్యత్వం 5 నుండి 16 కు హెచ్చించబడిందని ఆయనన్నారు.

శ్రీ పి.బి. అనవాని వందనసమర్పణంచేశారు.

ప్రారంభోత్సవం అయిన తరువాత బోర్డుసభ్యులు మదనమోహన్ మెటల్‌వర్క్స్, స్వస్తిక్ వ్యవసాయ పరికరాలు, స్వస్తిక్ బోలిక్ ఫ్యాక్టరీ ముషీరాబాద్ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ, లఘుపరిశ్రమల జీవనస్థ, గ్రామ పరిశ్రమల శిక్షణశేంద్రాలను పంచర్శించారు.

అత్యద్భుతమైన కొత్త ఎరువు

ఇండియానా పోలిస్, సెప్టెం 17

"వృక్ష జాతిలో విప్లవం, కలిగించగల అపురూపమైన ఎరువు ఒకదానిని, ఎలి లిల్లీ అండ్ కంపెనీవారు పరీక్షార్థం శాస్త్రజ్ఞులకు పంచి పెడుతున్నారు. జిబ్బరెల్లిక్ ఆమ్లం అనబడే ఈ ఎరువుతో పరిశోధనాలయంలో పరీక్షలు జరిపి చూడగా, దీనివల్ల మొక్కలు మామూలుగా పెరిగే దానికంటె దీనివల్ల విపరీతంగా పెరిగాయని ఈ కంపెనీవారన్నారు. ఈ రసాయన ఎరువు మొక్కల పెరుగుదలను ఏ పాటి ప్రోత్సహిస్తుందో వాతావరణం కంట్రోలు చేయబడిన పరిశోధనాలయాలలోను మామూలుగా వ్యవసాయక్షేత్రాలలో వుండే పరిస్థితులలోను కూడా లిల్లీ కంపెనీ పరిశీలించి చూచారు.

కరీంనగరంలో వినోబా జయంతి

కరీంనగర్, సెప్టెం 17

ఆచార్య వినోబా భావే జన్మదినోత్సవం సెప్టెంబర్ 11 వ తేదీన యిక్కడ జరుపబడింది. డా॥ పార్థసారథి అధ్యక్షతలో ఒక బహిరంగ సభ జరిగింది. శ్రీ కె. వి. నర్సింగరావు, జె. తుక్కారావు, బి. వెంకట్రామారావు, జె. హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు.

అక్కినేపల్లి గ్రామానికి చెందిన శ్రీ తిరుపతిరావు 5 ఎకరముల భూమిని, పోలంపల్లికి చెందిన శ్రీ ఎ నర్సింగరావు ఒక ఎకరం, ఎ. తిరుపతిరావు అర ఎకరం భూమిని దానంచేశారు.

శ్రీ బి వెంకట్రామారావు ప్రభృతులు భూదానోద్యమాన్ని వ్యాపింపజేయడానికి త్వరలో 'పదయాత్ర'కు బయలుదేరుతున్నారు.

పీపుల్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ

హైద్రాబాద్, సెప్టెం 16

చిక్కడపల్లిలోని పీపుల్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్‌సొసైటీ ప్రథమ వార్షికోత్సవం యిటీవల జరిగింది. శ్రీ గుండవరపు హనుమంతరావు (ఎం-ఎల్-ఏ) అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. టి. విశ్వపతిశాస్త్రి, బి. రామచందర్‌గార్లు కార్య నిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు సొసైటీ కృషిని వివరిస్తూ తక్కువ ఆదాయం ఉన్నవారు యీ సొసైటీలోచేరి గృహాలు నిర్మించుకోడానికి అనువుగా 7 లక్షలను సొసైటీ అప్పుగా యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించగలదని ఆశించారు. చిక్కడపల్లిలో నీటి కొరతను తొలగించాలని ఆయన వాటర్‌వర్క్స్ శాఖను కోరారు-

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయము

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

సెప్టెంబర్ 18 వ తేదీమంగళవారము సాయంత్రము 6 గంటలకు శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము నందు గుడివాడ కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ కేతవరపు రామకోటి శాస్త్రిగారు "పోహణ" అను విషయముపై ఉపన్యసింతురు.

పాఠశాలలకోసం చవకయాటం రియాక్టరును తయారించిన కంపెనీ

కలోగాపార్క్, సెప్టెం 17

ఏదైనా పాఠశాలకుగాని, పారిశ్రామిక సంస్థకుగాని, వైద్య పరిశోధనాలయానికిగాని సరిపోయే చిన్న, తక్కువ వ్యయపు, పరమాణుశక్తి రియాక్టరు డిజైనును తయారుచేశామని నార్తు అమెరికన్ ఏవియేషన్ ఇంకార్పొరేటెడ్ వారిశాఖ అయిన యాటమిక్స్ ఇంటర్నేషనల్ వారు ప్రకటించారు. ఈ రియాక్టర్ ధర 55,000 డాలర్లు పెట్టబడింది. పరమాణుశక్తి రంగంలో విస్తృత పరిశోధనలకు ఈ రియాక్టరు వీలు కల్పిస్తుందని కంపెనీ అధికారులు అంటున్నారు.

కృష్ణమీనన్ కైరో చేరిక

కైరో, సెప్టెం 17

పోర్టుఫోలియోలేని భారతమంత్రి శ్రీ వి-కె- కృష్ణమీనన్ నేటి ఉదయం యిక్కడకు విమానంలో వచ్చారు.

సూయజ్ సమస్యపై లండన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ మీనన్ ప్రెసిడెంటు నాసర్ ఆహ్వానంపై ఢిల్లీనుండి యిక్కడికి వచ్చారు.

మైసూర్ క్రేప్
మైసూర్ ఛిఫన్
బనారస్ సిల్కు
మరియు
సెలన్ మొదలగు
అందమైన చీరెలకు
నిలయము.
ఫ్యాషన్స్
పార్కులేన్
సికింద్రాబాద్.
ఫోన్ నెం. 6258.
(A. A.)

8 వ సంయుక్త వారము
గురుదత్ వారి
"సి. ఐ. డి"
ప్యాలెస్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్.
విజయా రిలీజ్.
Trupix

హైద్రాబాదు ప్రభు
హైద్రాబాదు
ప్రకట
1956 సెప్టెంబరు 23 తేదీ మధ్యాహ్న
హుస్సేన్‌సాగర్ కట్టవద్దనున్న మత్స్యశాఖ
హిమాయత్‌సాగరు చెరువు వేలం జరుపబడుతుంది.
చెందినవారు మాత్రమే వేలములో పాల్గొనవలెను. నీలు
టెండర్లు 1956 సెప్టెంబరు 26 తేదీ మధ్యాహ్నం 4 గంట
తీసుకోబడుతాయి. ఇతర వివరములు మత్స్యశాఖ కార్యాలయ
నుండి పొందవచ్చును- ఇట్లు
సం. మత్స్యశాఖాధికారి.

మంగళవారమునుండి (గురువారము) వరకుసా॥ 2-30 కం॥
తగ్గింపు రేట్లతో ప్రత్యేక మ్యాటినీలు.
విజయ ప్రొడక్షన్స్ వారి
'మిస్సమ్మ' [తెలుగు]
శా॥ సావిత్రి, జమున, యస్. వి. రామారావు, రేలంగి, నాగేశ్వరరావు.
అశోక్ హైద్రాబాద్.
Trupix

5 వ సంయుక్త వారము.
శంకర్ ప్రొడక్షన్సువారి
"సదారమ"
తారలు: ఎన్. జానకి, ముక్కామల, రేలంగి, కాశీకి,
చిత్రా టాకీస్ సికింద్రాబాద్.
(Trupix) కర్ణాటక ఫిలిమ్స్ విడుదల.

5 వ సంయుక్త వారము.
ఆల్ ఇండియా పిక్చర్స్
'అన్‌జాన్'
జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
Trupix. జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెని విడుదల.

ఈ అహార పదార్థములలో ఏది మీకు అత్యధిక శక్తిని యిస్తుంది?

బియ్యము
వనస్పతి
గోధుమ

బియ్యము మరియు గోధుమనే 'శక్తినిచ్చే ఆహార పదార్థములుగా' జనులు భావిస్తారు. కాని యీ మూడూ సమానముగ తూచి తీసుకుంటే బియ్యము లేక గోధుమ కంటె రెట్టింపు పైగా శక్తిని వనస్పతి యిస్తుందంటే మీకు ఆశ్చర్యము కలుగుతుంది. కనుక వనస్పతి ఒక ఉపయోగకరమైన వంటకు వాడే సాధనమే కాకుండా ఒక విలువైన ఆహార పదార్థము కూడాను.

వనస్పతి ప్రభుత్వము ఏర్పరచిన ఉన్నతమైన ప్రమాణములకు తగినట్లు చేయబడినది. కనుక మీకు ఎల్లప్పుడూ అపరైన సరఫరా లభిస్తోంది మీకు తెలియును. మీ దృష్టిని రక్షించి, చర్మరోగములు అంటకుండా కాపాడి మరియు అంటువ్యాధులు రాకుండా అడ్డుపడి సహకరించే విటమిను 'ఎ' దీనిలో పుష్కలముగా కలదు.

వనస్పతి కొంటే మీకు లాభమే

ఇది శుద్ధమైన శాక మూనెలనుండి తయారైనది

వనస్పతి తయారుచేయువారు మీ మంచి ఎలా చూస్తారు

వనస్పతిలో నువ్వులనూనె ఉండుటచే దానిని యితర ఆహార పదార్థములతో కలిపేస్తే మీ స్థానిక ఆరోగ్య అధికారులు సులభముగ కనుగొంటారు.

కనుక వనస్పతి తయారుచేయువారు మీకు ఒకటోకరకపు ఆహారపదార్థము యిచ్చుటయేకాక నిజాయితీ లేని వ్యాపారులనుండి మిమ్మల్ని ప్రభుత్వము రక్షించుటలో తోడ్పడతారు.

VANASPATI

ఈ ప్రసిద్ధిగాంచిన కంపెనీలు తయారుచేసిన వనస్పతిని ఎల్లప్పుడూ కొనండి

తోషాఖాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	హనుమాన్
స్వీయిక వనస్పతి ప్రోడక్ట్స్ లిమిటెడ్	స్వీయిక
బీకార్ స్వదేశీ వనస్పతి	స్వదేశీ
వెస్టరన్ ఇండియా వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	వన్ ప్లవర్
వెజిటబుల్ మినిమిన్ ఫుడ్స్ కంపెనీ లి.	ఏలిగి
బీకార్ ఆయిల్ ఇండస్ట్రీస్	వనవన
ఇండియన్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	లయన్
భారత్ వనస్పతి ప్రోడక్ట్స్ లి.	శీదియా
హిందూస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లి.	రతోంబ
బ్రహ్మపుత్ర వనస్పతి ప్రైవేట్ లిమిటెడ్	బి.వి.
పోస్ట్ వైట్ ఫుడ్ ప్రోడక్ట్ కంపెనీ లి.	లిలాన్
గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లి.	వజ్ర క్వాలిటీ
భావనగర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	ప్రభాత్
వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	ప్రభాత్
మార్గరిన్ & రిఫైన్‌డ్ ఆయిల్స్ కం. ప్రైవేట్ లి.	వ్రజరాజ్
డి.సి.ఎమ్. వనస్పతి మ్యానుఫాక్చరింగ్ వర్క్స్	మన్‌పసంద్
కాకా ఆయిల్ మిల్స్ కంపెనీ లి.	పరాగ్
పాలన్‌పూర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	నవరత్న
తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్	తుషార్
మోర్వి వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	తుంబి
హిందుస్తాన్ వనస్పతి మ్యానుఫాక్చరింగ్ కం. ప్రైవేట్ లి.	పల్లా
మైసూర్ వెజిటబుల్ ఆయిల్ ప్రో. లి.	దామంది
ఆల్మిల్ వనస్పతి కంపెనీ లి.	గోల్డెన్ యారో
ఎస్. జి. వెజిటబుల్ ప్రోడక్ట్స్	గోపాల్
వ్యస్తిక్ ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	గ్రేస్
మోదీ వనస్పతి మ్యానుఫేక్చరింగ్ కం.	రోలోజెమ్
తనుమ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	తనుమ్
మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కా. లి.	కామధేను
తాస్ట్ ఏసియాటిక్ కం. (ఇండియా) ప్రైవేట్ లి.	ఓ.కె.
అహ్మద్ టామర్‌కాయ్	ఉమదా
తాస్ట్ కోస్ట్ ఫుడ్ ప్రోడక్ట్స్	అలోకా
జగదీష్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్	అరుణ్
కడియార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	—

వనస్పతి మ్యానుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాయొక్క సభ్యులు

ప్రపంచములోని జనులకందరికి అత్యావశ్యకమైన పదార్థములలో ఆహారము ఒకటి. సమృద్ధిగల పంటలు పండిన ఎల్లరికి ఆనందమే.

వ్యవసాయములోపలికి అనేక ఇతర మానవ కార్యక్రమములలో పరస్పర సహకార క్యమియ సత్ఫలములకు కారణము, ప్రస్తుతము భారతదేశములో ప్రతిరంగములోను అనూహ్య ఫలితములిచ్చుటకు మానవ మరియు యంత్ర బలములు ఉపయోగ పడుచున్నవి.

నూ పెట్రోలియం పదార్థములు ఎడతెగక సమకూర్చుటయే, అభివృద్ధి కార్యక్రమముల అభివృద్ధి, విజయ సాధనలకు మూలాధారము.

స్టేన్‌వేక్ — అభివృద్ధిక నామచిహ్నము

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

(యు. ఎస్. ఎ. లో స్థాపించబడినది. కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)